

నేడు నారా భువనేశ్వరి రాక

ఎన్‌టీఆర్ సంజీవని ఉచిత ఆరోగ్య రథం ప్రారంభం



రాజమహేంద్రవరం రూరల్, సెప్టెంబరు 29 :సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి సోమవారం రాజమహేంద్రవరంలో పర్యటించనున్నారు. హైదరాబాద్ నుంచి విమానంలో బయలుదేరి రాజమహేంద్రవరం ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు.గోరంట్ల శాంతారావు ఫౌండేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేయనున్న ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్ అండ్ మొబైల్ క్లినిక్‌ను భువనేశ్వరి ప్రారంభిస్తారు. ఉదయం 10.30 గంటలకు రాజమహేంద్రవరం ప్రకాష్‌నగర్‌కు చేరుకుని బ్లడ్‌బ్యాంక్‌ను ప్రారంభిస్తారు. అనంతరం డాక్టర్లతో ముఖాముఖి నిర్వహిస్తారు.అనంతరం 11.30 గంటలకు కొంతమూరు పంచాయతీ ఆఫీసులో ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్య రథం (మొబైల్) క్లినిక్ ప్రారంభిస్తారు.మధ్యాహ్నం 1.45 గంటలకు కొంతమూరు నుంచి బయలుదేరి మధురపూడి విమానాశ్రయానికి చేరుకుని హైదరాబాద్‌కు తిరిగి వెళతారు. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నారు.



రాజమహేంద్రి!

పట్టాలపై దూసుకుపోదాం.. గాలిలో ఎగిరిపోదాం

పేరు రాజమహేంద్రి.. పేరుకు తగినట్టే నగరంలో రాజసం ఉట్టిపడుతూనే ఉంటుంది.. నగరానికి తగ్గట్టు రైల్వే స్టేషన్..మరో పక్క బస్టాండ్.. ఇంకో పక్క విమానాశ్రయం.. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లాలన్నా రాజమార్గమే.. ప్రస్తుతం ఆ మార్గాలనే మరింత ఆధునీకరించనున్నారు. దీనిలో భాగంగా రైల్వే స్టేషన్‌ను మరింత రాజసం ఉట్టిపడలా తీర్చిదిద్దేందుకు ఏకంగా రూ.285 కోట్ల నిధులు మంజూరు చేశారు.. డిసెంబరు తర్వాత పనులకు శ్రీకారం చుట్టేందుకు సన్నద్ధమవుతున్నారు. మరో పక్క విమానయానంది ఇదే పరిస్థితి. ఏకంగా రూ.350 కోట్లు మంజూరు చేశారు. బస్టాండ్‌ను అభివృద్ధి చేస్తున్నారు. వచ్చే పుష్కరాల నాటికి నగర రూపురేఖలు మారిపోయేలా ప్రతిపాదనల దశలో పనులు ఉన్నాయి.

- ప్రజా రవాణాలో పరుగులు
- కూటమి ప్రభుత్వం దూకుడు
- ఎయిర్‌పోర్ట్‌కు రూ.350 కోట్లు
- రైల్వే స్టేషన్‌కు రూ.285 కోట్లు
- ఆధునీకరణ దిశగా అడుగులు
- డిసెంబర్ తర్వాత నుంచి పనులు?
- 2027 పుష్కరాలకు పూర్తి
- ఆర్‌టీసీకి కొత్త ఈ-బస్‌లు

(రాజమహేంద్రవరం - ఆంధ్రజ్యోతి)

గోదారోళ్లకు గేట్‌వే వంటి రాజమహేంద్రవరం ప్రజారవాణాలో పరుగులు పెట్టనుంది.సదుపాయాలతో మెరుగులు దిద్దుకోనుంది.ఇప్పటికే ఇక్కడి నుంచి పౌర విమానయానం, రైలు ప్రయాణం, రోడ్డు రవాణా ద్వారా రోజూ వేలల్లో ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వంలో తూర్పున చతికిలపడిన ప్రజారవాణా వ్యవస్థను కూటమి ప్రభుత్వం కేంద్ర సహకారంతో రయ్.. రయ్ అంటూ టాప్‌గేర్‌లో పరుగులు పెట్టించ నుంది. విమానాశ్రయానికి కొత్తరెక్కలు, రైల్వేస్టేషన్‌కి అంతర్జాతీయ హంగులు,ఆర్టీసీకి కొత్త బస్సులు..ఇలా ప్రజా రవాణాలో తూర్పునకు మహర్దశపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం.

అంతర్జాతీయ స్థాయిలో రైల్వే స్టేషన్

ఓరెండేళ్లలో..అంటే పుష్కరాల నాటికి రాజమండ్రి రైల్వే స్టేషన్ రూపురేఖలు సమూలంగా మారిపోనున్నాయి. రానున్న 50 ఏళ్లకు సరిపడా అంతర్జాతీయ స్థాయిలో హంగులు,సదుపాయాలు రానున్నాయి. ఎయిర్‌పోర్టు మాదిరిగా సౌకర్యాలు కల్పించనున్నారు. పనులను పట్టాలెక్కించడానికి ఎంపీ పురందేశ్వరి పరుగులు పెడుతున్నారు.ఈ మేరకు ఇప్పటికే రూ.285 కోట్లు మంజూరయ్యాయి. స్థానికంగా ఉన్న ప్రాధాన్యాలపై ఎంపీ పురందేశ్వరి కొన్ని సూచనలు చేశారు.రైల్వే స్టేషన్‌కు తూర్పువైపున వేగంగా అభివృద్ధి చెందుతుండడం, రాకపోకలకు ఈ దారి దగ్గరగా ఉండడం, హైవేకు సులభంగా వెళ్లే అవకాశం ఉండడం, భవిష్యత్ అవసరాలు వంటి కారణాలతో తూర్పు వైపున తగు దృష్టి సారించాలని రైల్వే అధికారు లకు పురందేశ్వరి విన్నవించారు. ఆమె చొరవతో పనులకు సంబంధించిన అంచనాలు డిల్లీ స్థాయిలో తుది రూపుదిద్దుకుంటున్నాయి.టెండర్లు, సాంకేతిక అనుమతులు తదితర ప్రక్రియ పూర్తయి ఈ డిసెంబరులో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టే అవకాశం ఉంది.రాజమండ్రి రైల్వే స్టేషన్ గుండా రోజుకు సుమారు 120 రైళ్ల ద్వారా సరాసరిన 30,336 మంది రాకపోకలు సాగిస్తున్నారు. ఏడాదికి రూ.140 కోట్ల ఆదాయం సమకూరుతోంది.గతేడాది జూలైలో ఎన్ఎస్‌జీ-2 హోదా జాబితాలోకి స్టేషను చేరింది.

విమానయానానికి కొత్త రెక్కలు

పౌర విమానయానానికి తూర్పు గోదావరి, కాకి నాడ, కోనసీమ జిల్లాలు,ఉమ్మడి తూర్పులోని మన్యం ప్రాంతాల వారికి రాజమండ్రి ఎయిర్‌పోర్ట్ (మధురపూడి) గేట్‌వే వంటిది. గత టీడీపీ ప్రభుత్వంలో దీనిని విస్తరించారు. నైట్ ల్యాండింగ్ సదుపాయం తీసుకొచ్చారు. ఆపరేటర్లు ఒకరి కంటే ఎక్కువగా ఉండేవాళ్లు. ఏడాదికి ప్రయాణించే వారి సంఖ్య 4 లక్షల వరకూ పెరిగింది. ప్రస్తుత సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు స్వయానా బావ మరిది అయిన కింజరాపు రామ్మోహన్ నాయుడు కేంద్ర పౌర విమానయాన శాఖ చూస్తున్నారు. దీంతో తూర్పు ప్రజల విమానాశ్రయానికి కలిసొచ్చే రోజులు వచ్చాయి. ఆయన చొరవతో రూ.350 కోట్ల నిధులు మంజూరు కావడమే కాకుండా అభివృద్ధి పనులను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.దీంతో వచ్చే ఏడాది చివరి నాటికి విమానాశ్రయం రూపురేఖలు మారిపోనున్నాయి.ప్రస్తుతం 225 మంది ప్రయాణికుల సామర్థ్యం ఉండగా అది ఏకంగా 2 వేలకు పెరగనుంది. ప్రస్తుతం 4 పెద్ద, 2 చిన్న, 8 హెలికాప్టర్లు నిలిపే వీలున్న ఏప్రాన్‌ల సంఖ్యను నాలుగుకు పెంచుతారు.దీంతో మరో రెండు మూడు విమానాలు నిలిపే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ఏటీఆర్ రకం విమాన సర్వీసులను ఒక ఆపరేటర్ మాత్రమే నడుపుతున్నారు. వీటిలో గరిష్ఠంగా 72 మంది మాత్రమే ప్రయాణించే వీలుంది. టెర్మినల్ విస్తరణలో భాగంగా 1750 చదరపు మీటర్లు ఉన్న రన్‌వేను 3,165 మీటర్లకు పెంచుతారు. దీంతో బోయింగ్, ఎయిర్ బస్ వంటి భారీ విమానాలు రాకపోకలు సాగించడానికి వీలుంటుంది. ఈ విమానాల్లో 180-220 మంది ప్రయాణించవచ్చు. మొత్తం కొత్త టెర్మినల్ భవనం 22 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంటుంది.నాలుగు ఎస్కలేటర్లు, ఐదు ఎలివేటర్లు ఉంటాయి.ఇప్పటి వరకూ ప్రయాణికులు టెర్మినల్ నుంచి విమానం ఆగిన ప్రదేశానికి బస్సుల్లో వెళ్లి ఎక్కుతున్నారు.ఇకపై ఎయిరో బ్రిడ్జిల ద్వారా టెర్మినల్ నుంచి నేరుగా విమానంలోకి ప్రవేశించవచ్చు.700 కార్లు నిలిపే విధంగా పార్కింగ్ ఏరియాను విస్తరిస్తారు. కార్గోని మెరుగు పరచనున్నారు.దీంతో కోనసీమ, ఏలూరు జిల్లాల్లోని కొబ్బరి, మత్స్య ఉత్పత్తుల ఎగుమతి సులభతరం అవుతుంది. ప్రస్తుతం హైదరాబాద్, చెన్నై,బెంగళూరుకు 20 సర్వీసులు నడుస్తున్నాయి.భవిష్యత్తులో షిరిడీ, అయోధ్య, వారాణసీ, ముంబై, తిరుపతికి నడిపే ప్రతిపాదనలు ఉన్నాయి.కొత్త టెర్మినల్ భవనం పూర్తయి విమానాల సంఖ్య పెరిగి ధరలు కాస్త సహేతుకంగా ఉంటే ఏడాదికి 4 నుంచి ఆరేడు లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించే అవకాశం ఉంది.

ప్రగతి రథ చక్రాలు పరుగు

గత ప్రభుత్వంలో తుక్కయిన రోడ్లపై డొక్కు బస్సుల్లో ప్రయాణం గుర్తుందా?.ఇంటికి వెళ్లాక ఒళ్లునొప్పుల మాత్ర తప్పకుండా వేసుకోవాల్సిందే. బస్సు శబ్దాలకు చిర్కెత్తుకొచ్చేది. ప్రగతి రథచక్రాలు ఊగుతూ నడిచేవి. ఇప్పుడు ఆ పరిస్థితిని మంచి ప్రభుత్వం క్రమంగా మారుస్తోంది. ఇప్పటికే రోడ్లు వేస్తున్నారు. ప్రజారవాణాలో అతి ముఖ్యమైన ప్రగతి రథ చక్రాలకు ఊతం ఇచ్చే దిశగా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు.దీనిలో భాగంగా తూర్పువాసులకు ప్రధానమైన రాజమహేంద్రవరం ఆర్టీసీ డిపోలో డొక్కు బస్సులుపోయి కొత్త బస్సులు రానున్నాయి. ఇప్పటికే 87 ఆర్టీసీ, 57 అద్దె బస్సులు నడుస్తున్నాయి. వీటిలో నవంబరుకు 3 బస్సులకు 15 ఏళ్లు నిండుతుంది. వీటిని ఆపేయాల్సి ఉంటుంది. డొక్కు బస్సుల సంఖ్యా తక్కువేమీ లేదు.గత ఐదేళ్లలో బస్సుల మరమ్మతులు, స్పేర్ పార్టులకు వైసీపీ ప్రభుత్వం డబ్బులు ఇవ్వకపోవడంతో ఉన్నవాటినే ఏదోలా తిప్పుతూ వచ్చారు. ఇప్పుడు ఆ తిప్పలు తప్పనున్నాయి.కూటమి ప్రభుత్వం వచ్చాక ఇప్పటికే ఆర్టీసీకి సూపర్‌లగ్జరీ,అల్ట్రా డీలక్స్ ఆరు, అద్దె ప్రాతిపదికన ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగులు 7 కలిపి 13 కొత్త బస్సులు వచ్చాయి.50 ఎలక్ట్రికల్ బస్సులు త్వరలో రానున్నాయి. ఇప్పటికే రోజుకు 35 వేల మంది ప్రయాణిస్తుండగా రోజుకు సరాసరి రూ.20 లక్షలు, పండుగల వంటి ప్రత్యేక దినాల్లో రూ.24 లక్షల వరకూ ఆదాయం సమకూరుతోంది. బస్సులు,సదుపాయాలు సమకూరితే ప్రయాణికుల సంఖ్య,ఆదాయం పెరిగే అవకాశం ఉంది.గత ఐదేళ్లలో కండక్టర్లు,డ్రైవర్లు నియామకాలు పట్టించుకోలేదు.ఉన్నవాళ్లనే డబుల్, ట్రిబుల్ డ్యూటీలతో రుద్దేశారు. ప్రస్తుతం 170 మంది కండక్టర్లు ఉండగా 15 మంది కొరత ఉంది.182 మంది డ్రైవర్లు ఉండగా 20 మంది అవసరత ఉంది.

రూపురేఖలు మారేదిలా..

రైల్వే స్టేషను అభివృద్ధి పనులు గతి శక్తి (రైల్వే బోర్డు) ఆధ్వర్యంలో జరగనున్నాయి. ఇప్పటికే ఇంజనీర్లు ఎలివేషన్‌కి సంబంధించి మూడు రకాల ప్రతిపాదనలు సిద్ధం చేశారు.వాటిలో ఒకటి అనుమతి పొందనుంది.ఇప్పటి రైల్వే స్టేషను రూపు రేఖలు పూర్తిగా మారిపోనున్నాయి. రైల్వే స్టేషను లోపల అంతా ఏసీ సదుపాయం, వెడల్పు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలపై స్టాల్స్, ఎస్కలేటర్లు, లిఫ్టులు ఇలా చాలా సౌకర్యాలు రానున్నాయి. ఇటు గూడ్సు షెడ్ నుంచి అటు ఏడీ ఆర్ఎం కార్యాలయం వరకూ ఉన్న భవనాలను తొలగించి నాలుగు అంతస్తులతో అధునాత భవనం నిర్మిస్తారు. పోలీస్‌స్టేషన్ దగ్గర నుంచీ అన్ని కార్యాలయాలు అదే భవనంలో ఉంటాయి. మెయిన్ స్టేషన్ బిల్డింగ్ ఏకంగా 1473 స్క్వేర్ మీటర్లలో ఉంటుంది. పోర్టికో ప్రస్తుతం 68 చ.మీ ఉండగా 338 చదరపు మీటర్లు వస్తుంది.బుకింగ్ కౌంటర్లు సమూలంగా మారిపోతాయి. ఇప్పుడు 21 చ.మీల్లో ఉండగా 250 చ.మీకు పెంచుతారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో సాధారణ, స్లీపర్, ఏసీ క్లాస్, మహిళల వెయిటింగ్ హాల్స్, వాష్‌రూమ్స్, బుకింగ్ కౌంటర్లు, ఫ్రూట్ స్టాల్.. మొదటి ఫ్లోర్‌లో ఏసీ డీలక్స్ 3 రూమ్స్, నాన్ ఏసీ రూమ్ ఒకటి, నాన్ ఏసీ డార్మిటరీ క్యాబిన్స్ 9, ఏసీ డార్మిటరీ క్యాబిన్స్ 5,ఆస్పత్రి తదితర సదుపాయాలు వస్తాయి. ప్రయాణికులు, సిబ్బంది వాహనాలను దృష్టిలో పెట్టుకొని పార్కింగ్ ప్రదేశాలు ప్రతిపాదించారు. కార్లు 191, ఆటోలు 381, ద్విచక్ర వాహనాలు 814 పట్టే విధంగా పార్కింగ్ ప్లాన్ చేశారు.203 సైకిళ్లను నిలుపుకునే విధంగా ప్లాన్‌లో ప్రతి పాదించడం విశేషం. మొత్తం 14,600 చదరపు మీటర్ల పార్కింగ్ ఏరియా ఉంటుంది.లిఫ్టులతో మల్టీలెవెల్ ఆటోమేటెడ్ ర్యాంపుల సిస్టం నిర్మిస్తారు. అయితే గోదావరి రైల్వే స్టేషను అభివృద్ధిపై కూడా దృష్టి సారించాలని ప్రయాణికులు కోరుతున్నారు. సిటీలోని ప్రధాన ప్రాంతాలకు ఈ స్టేషను బాగా దగ్గరగా ఉండడంతో కొన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపాలనే డిమాండ్ ఉంది.



ప్రమాదానికి గురైన యువతికి ధైర్యం చెబుతున్న మంత్రి దుర్గేష్

మంత్రి దుర్గేష్ పెద్ద మనసు

రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైన యువతికి సపర్యలు

కడియం, సెప్టెంబరు 29 : మంత్రి కందుల దుర్గేష్ రోడ్డు ప్రమాదానికి గురైన యువతికి చికిత్స చేయించి పెద్దమనసు చాటుకున్నారు.. వేమగిరి-కడియపులంక మధ్యలో జాతీయ రహదారిపై సోమవారం మధ్యాహ్నం రెండు మోటారు సైకిళ్లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో ఒక మోటారు సైకిల్‌పై ఉన్న యువతి కిందపడి గాయాలపాలైంది.అటుగా వెళుతున్న రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ గమనించి వెంటనే కాన్వాయ్ ఆపారు. కారు దిగి రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైన యువతికి కంగారుపడకమ్మా..ఏం పరవాలేదంటూ ధైర్యం చెప్పారు. తన సిబ్బందితో ప్రాథమిక చికిత్స చేయించి ఆసుపత్రికి తరలించారు.



యూటీఎఫ్ జిల్లా స్థాయి క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ ఐవీ

టీచర్లూ.. ఆడేశారు..

ఉత్సాహంగా యూటీఎఫ్ జిల్లా స్థాయి క్రీడాపోటీలు

రాజమహేంద్రవరం అర్బన్, సెప్టెంబరు 29 : క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఐ. వెంకటేశ్వరరావు అన్నారు. రాజమహేంద్రరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల క్రీడా మైదానంలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీలను ఎమ్మెల్సీ ఐవీ, డీఈవో వాసుదేవరావు ప్రారంభించారు. క్రీడలు మనిషిలో చైతన్యం నింపుతాయన్నారు. ఖాళీ సమయాల్లో ప్రతి ఒక్కరూ ఆటలు ఆడాలన్నారు.డీఈవో వాసుదేవరావు మాట్లాడుతూ నిత్యం పని ఒత్తిడితో సతమతమయ్యే ఉద్యోగులు అప్పుడప్పుడైనా క్రీడల్లో పాల్గొనాలన్నారు.యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అరుణకుమారి మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి యూటీఎఫ్ రాజీలేని కృషి చేస్తున్నదన్నారు. స్లో రన్నింగ్, రన్నింగ్, షాట్‌పుట్, వాలీబాల్, చెస్, క్రికెట్, బ్యాడ్మింటన్ తదితర పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జయకర్,షరీఫ్, పీఈటీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విజేతలైన న్యాయవాదులతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత

పోటీతత్వం ఉండాలి

న్యాయవాదుల క్రీడాపోటీల్లో జిల్లా జడ్జి సునీత

రాజమహేంద్రవరం సిటీ, సెప్టెంబరు 29: ప్రతి ఒక్కరూ పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత సూచించారు. రాజమహేంద్రవరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాస్మోపాలిటన్ క్లబ్,బార్ అసోసియేషన్ హాలులో జరుగుతున్న రాష్ట్రస్థాయి న్యాయవాదుల షటిల్, బ్యాడ్మింటన్, కేరమ్స్, చెస్ పోటీలు ఆదివారంతో ముగిశాయి.ఈ మేరకు ఆయా పోటీల్లో విజేతలకు బహుమతులు అందించి మాట్లాడారు. క్రీడలతో మనసు దృఢంగా ఉంటుందన్నారు. మానసిక ఒత్తిడిని జయించవచ్చన్నారు. క్రీడాపోటీల నిర్వహణ అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు తవ్వల వీరేంద్రనాథ్,ఏపీ బార్ కౌన్సిల్ సభ్యుడు ముప్పాళ్ల సుబ్బారావు, జనరల్ సెక్రటరీ పెళ్ళూరు రమేష్ , కాశి శ్రీనివాసరావు, కర్ర హనుమంతరావు, ధర్నాల కోట వెంకటేశ్వరరావు, బీరా అరుణ్‌కుమార్, కాస్మోపాలిటన్ క్లబ్ అధ్యక్షుడు డీవీవి త్రినాద్, సీనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



మద్యం షాపులు 502

ప్రైవేటు మద్యం షాపులు వచ్చేస్తున్నాయ్.. నేడో రేపో నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది.. ఈసారి ఉమ్మడి జిల్లాకు 502 మద్యం షాపులు కేటాయించనున్నారు.. మరో 15 రోజుల్లో ఈ షాపులు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. - వివరాలు 7లో



రావులపాలెంలో చిరుత కలకలం 7



పందలపర్రు ర్యాంపు వద్ద గుమిగూడిన లారీల యజమానులు

అక్రమంగా.. తరలిపోతున్న ఇసుక

- బిల్లులు లేకుండా రెండు లారీలతో ఇసుక
- పందలపర్రులో అడ్డుకున్న లారీల యజమానులు
- అక్రమ తరలింపుపై ఆగ్రహం.. ఆందోళన
- పోలీసులు చేరుకుని సముదాయింపు
- ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్

నిడదవోలు, సెప్టెంబరు 29 : ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగిపోతూనే ఉంది. ఒక పక్క చాలా మంది ఇసుక దొరక్క కష్టాలు పడుతుంటే మరో పక్క అక్రమార్కులు మాత్రం ఇసుకను దోచేస్తున్నారు. ఈ సంఘటనే అందుకు ఉదాహరణ. నిడదవోలు మండలం పందలపర్రు ర్యాంపు నుంచి ఇసుక సరఫరా జరుగుతోంది. జిల్లాలో ఆ ర్యాంపు నుంచి మాత్రమే ఇసుక సరఫరా అవుతుండడంతో డిమాండ్ నెలకొంది. దీంతో ప్రతి రోజూ వందలాది లారీలు క్యూకడుతున్నాయి. ఆదివారం చాలా మంది లారీ డ్రైవర్లు ఇసుక కోసం క్యూలో ఉన్నారు. వాళ్ల కళ్లెదుటే లోపలకు వెళ్లిన రెండు లారీలు ఇసుకను లోడ్ చేసుకుని మళ్లీ అంతే స్పీడ్‌గా బయటకు వచ్చాయి. ఇది గమనించిన లారీ డ్రైవర్లు రెండు లారీలను అడ్డగించారు.బిల్లులు లేకుండా ఇసుక తరలిస్తున్నట్టు గుర్తించి ఆందోళనకు దిగారు. ఇసుక మాఫియాకు చెందిన ఒక వ్యక్తి ఇసుక దందాకు పాల్పడుతూ ఇసుక లోడింగ్ చేయించుకుని బిల్లులు లేకుండా వెళ్లిపోతున్నట్టు చెబుతున్నారు.దీంతో ర్యాంపు వద్ద ఉన్న అధికారులు లారీ యజమానులను సముదాయించడానికి ప్రయత్నించినా ఆగలేదు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తికి అధికారులు సైతం కొమ్ముకాస్తున్నారంటూ లారీ యజమానులు మండిపడ్డారు. విషయం బయటకు పొక్కడంతో హడావిడిగా ఒక వ్యక్తి బిల్లులు కొట్టించుకున్నాడు. ఈ రెండు లారీలు సీజ్ చేస్తే తప్ప లోడింగ్ జరగనివ్వమంటూ లారీ యజమానులు భీష్మించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని లారీ డ్రైవర్లను శాంతింపజేశారు. విచారణ చేసి కేసు నమోదు చేస్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

రాజమహేంద్రవరం రూరల్, సెప్టెంబరు 29: ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం సోమవారం యథావిధిగా జరుగుతుందని కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు.ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు మునిసిపల్,సబ్‌కలెక్టర్,మండల కార్యాలయాల్లో జరుగుతుందని చెప్పారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



ఎక్కడి వారు అక్కడే.. గప్‌చుప్!

రాజమహేంద్రవరంలో వింత బదిలీలు

బదిలీ అంటే బాధెందుకు.. భయమెందుకు.. మారిన పరిణామాల నేపథ్యంలో ప్రస్తుతం అధికారుల తీరిది.. ఎందుకంటే కాస్త లౌక్యం.. చేతిలో సొమ్ములు ఉంటే చాలు సీటు మారాల్సిన పనిలేదు.. ఎక్కడికో వెళ్లాల్సిన అవసరమూ లేదు.. ఎక్కడ ఉన్నారో అక్కడే బదిలీ చేయించుకోవచ్చు. రాజమహేంద్రవరంలో వివిధ ప్రభుత్వ శాఖల బదిలీల్లో వింత పోకడలే అందుకు ఉదాహరణ.

- సీటు మారినా.. మారని ప్లేస్
- కార్పొరేషన్ టు రుడాకు బదిలీ
- మరొకరు రుడా టు కార్పొరేషన్‌కు..
- ఇంకొకరు నగరంలో మరో శాఖకు..
- ఎక్కడికక్కడే సర్దుబాట్లు
- ఇక్కడే పాతుకుపోయిన ఎంహెచ్‌వో
- దిగువ స్థాయి సిబ్బంది విస్మయం
- బదిలీలపై రకరకాల వాదనలు

రాజమహేంద్రవరం సిటీ,సెప్టెంబరు 29: బదిలీలు ప్రభుత్వాలు మారినప్పుడు, సర్వీసు 2 నుంచి ఐదేళ్ళు ఒకే చోట పూర్తి చేసుకున్నప్పుడు మాత్రమే జరుగుతుంటాయి. రాజమహేంద్రవరంలో కూడా ఇదే తరహా బదిలీలు సాగుతున్నాయి కాకపోతే కొంత డిఫరెంట్. రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీతో పాటు పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్, శాఖల బదిలీలు చాలా విడ్డూరంగా ఉన్నాయి. ఎంత విడ్డూరం అంటే ఎక్కడికక్కడే సీట్లను సర్దేసుకున్నారు. గత ప్రభుత్వంలో ప్రజా ప్రతినిధులతో అంటకాగిన అధికారులను ఖచ్చితంగా బదిలీ చేస్తారు. కొత్త వారిని నియమిస్తారని కొన్ని శాఖల్లో సిబ్బంది భావిస్తుండగా ఆయా అధికారులను చాలా విచిత్రంగా కాంపౌండ్ దాటకుండా బదిలీ చేసి సర్దుబాటు చేయడం విమర్శలకు తావిస్తోంది.

రుడా టూ కార్పొరేషన్ టూ రుడా

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగంలో బదిలీలు చిత్రవిచిత్రంగా జరిగాయి. వైసీపీ ప్రభుత్వంలో అనుకూలంగా పనిచేసిన ముఖ్యఅధికారులు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ సీటుకే అతుక్కుపోవడం గమనార్హం. నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం వచ్చేసరికి సిటీప్లానర్ గత ప్రభుత్వ హయాంలో పనిచేశారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఆయన నెల్లూరుకు బదిలీ అయ్యినట్టు వెంటనే దానిని రద్దు చేయించుకున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఇంతలో అనూహ్యంగా ఆయన్ను రుడా చీఫ్ ప్లానింగ్ అధికారిగా బదిలీ చేశారు. రుడాలో ఇప్పటివరకు ప్లానింగ్ అధికారిగా పనిచేసిన కోటయ్యను రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ సిటీ ప్లానర్‌గా బదిలీ చేశారు. అసిస్టెంట్ సిటీప్లానర్ అనితను కార్పొరేషన్ టూ రుడాకు, బాలాజీ, కృష్ణను ఇతర జిల్లాకు బదిలీలు చేశారు.

ఇంజనీరింగ్ విభాగంలో

రాజమహేంద్రవరంనగరపాలక సంస్థ ఎస్ఈగా గత ప్రభుత్వంలో పనిచేసిన పాండురంగారావును ఇక్కడ నుంచి రాజమహేంద్రవరంలోనే ఉన్న పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగానికి బదిలీ చేశారు. ఆయన వచ్చి రెండేళ్లు పూర్తయింది. సాధారణ బదిలీల్లో భాగంగా ఎక్కడో చోటకు బదిలీ అవుతారని అంతా అనుకున్నారు.. పదవీ విరమణకు దగ్గరపడిన నేపథ్యంలో ఎస్ఈని రాజమహేంద్రవరం ఎంజీ కాంప్లెక్స్ సమీపంలోని పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగానికి బదిలీ చేశారు. ఇంజనీరింగ్ విభాగంలో ఈఈ శేషగిరిరావును ఏలూరు టిడ్కోకు బదిలీ చేశారు. మరికొంత మందిని విజయవాడ, విశాఖపట్నానికి బదిలీ చేశారు. క్షేత్రస్థాయిలో కొంత మందిని తటస్థంగా ఉంచేశారు. ఏళ్ల తరబడి పనిచేస్తున్నావారిని అంతర్గతంగా సీట్లు మార్చారు. వీరికి ప్రత్యేకమైన జీవోను తీసుకువచ్చి మార్చాల్సి ఉంది. ఈ జీవో రాక గత 30 ఏళ్ళుగా నగరపాలక సంస్థలో కేవలం సీట్లు మారుతున్న ఉద్యోగులు ఎంతో మంది ఉన్నారు. ఇక్కడే ఉద్యోగంలో చేరి ఇక్కడే పదవీ విరమణ పొందిన వారు ఉన్నారు.



పబ్లిక్ హెల్త్ విభాగం..

రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ పబ్లిక్ హెల్త్ విభాగంలో బదిలీలేకుండా పోయాయి. ఎంహెచ్‌వో డాక్టర్ వినూత్న వచ్చి మూడేళ్లు దాటినా ఆమెను కొనసాగిస్తున్నారు. శానిటరీ సూపర్‌వైజర్లు కూడా ఎప్పటి నుంచో ఇక్కడే పనిచేస్తున్నారు. వాస్తవానికి సీనియార్టీని బట్టి పదోన్నతిపై బదిలీ చేయాల్సి ఉండగా అదిలేదు. ఈ విభాగంలో కూడా బదిలీలు లేవు ఎక్కడివారు అక్కడే పనిచేస్తున్నారు.

గత పాలకులతో చెట్టాపట్టాల్..?

రాజమహేంద్రవరంలో అనేక అక్రమ కట్టడాలు, అనధికార పనులకు ఆజ్యం పోసిన కొంత మంది అధికారులు ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో కూడా అక్కడిక్కడ సీట్లు మార్చుకుని ఉండిపోవడం విస్మయానికి గురిచేస్తోంది. ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసిన వారు ఉన్నారు. వీరిలో కొంత మందిని మాత్రమే బదిలీలు చేశారు. క్షేత్రస్థాయిలో బదిలీలు లేవు.రాజమహేంద్రవరానికి కొత్త అధికారులు వస్తే గత ప్రభుత్వ ప్రజాప్రతినిధుల అక్రమాలు బయటకు తీస్తారని కూటమి నాయకులు ఎదురుచూస్తున్న క్రమంలో బదిలీలు నిరాశ మిగిల్చాయి. పాతఅధికారులే సీట్లు మారి పనిచేస్తే ఎవరిలో పాలు వారు దాచుకుంటారనే విమర్శలు ఉన్నాయి.



కొత్త మద్యం షాపులు 502?

● ఉమ్మడి జిల్లాకు కేటాయిస్తారని అంచనా ● జనాభా ఆధారంగా లైసెన్స్ ఫీజు
● 10 వేలు లోపు ఉంటే రూ.50 లక్షలు ● 5 లక్షల జనాభా దాటితే రూ.85 లక్షలు
● గీతకార్మికులకు 52 షాపులు ● నేడో రేపో నోటిఫికేషన్ విడుదల
● అక్టోబరు 15 తరువాత ప్రైవేటు షాపులు ● మళ్లీ తెరుచుకున్న ఎక్సైజ్ స్టేషన్లు

రాజమహేంద్రవరం, సెప్టెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మందుబాబులకు మంచిరోజులు రానున్నాయి. అక్టోబరు మూడో వారంలో ప్రైవేటు మద్యం షాపులు తెరుచుకునే అవకాశం ఉంది. పాత బ్రాండ్లు మందుబాబులకు అందుబాటులోకి వస్తాయి. కొత్త మద్యంషాపుల సంఖ్య, లైసెన్సు రుసుం పై మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సుల ఆధారంగా ఇప్పటికే కూటమి ప్ర భుత్వం ఓ నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు 502 ప్రైవేటు మద్యం షాపులు రానున్నాయి. నూతనం గా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ ఏర్పాటు కానుంది. ఈమేరకు ఆ విభాగానికి సంబ ంధించి పోస్టులను సృష్టించారు. మద్యం అక్రమాలు, నాటుసారా, మాదక ద్రవ్యాలను అరికట్టడంపైనే ఈవిభాగం దృష్టి సారిస్తోంది.

గాడిలో ఎక్సయిజ్

వైసీపీ ప్రభుత్వం ఎక్సైజ్‌శాఖను అతలాకుతలం చేసిన విషయం తెలిసి ందే. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నాసిరకం మద్యానికి తెరదించ డానికి చర్యలు చేపట్టింది. ఇప్పటికే ఐదేళ్ల నుంచీ కనుమరుగైన అంతర్జాతీయ కంపెనీలకు చెందిన ఐబీ, ఎంసీ విస్కీలు క్వార్టర్ రూ.180కే అందుబాటులోకి వచ్చాయి. మద్యం విధానాన్ని ప్రక్షాళన చేసే పనిలో భాగంగా కూటమి ప్రభుత్వం సెబ్‌ని రద్దుచేసి ఎక్సైజ్‌కి పూర్తిస్థాయి అధికారాలు కట్టబెట్టి బదిలీలు మొదలుపెట్టింది. ఇకపై మద్యం అమ్మకా లను ఏపీఎస్‌బీసీఎల్ అధికారులు చూస్తారు. మద్యం అమ్మకాలు, అక్రమాలపై ఎక్సైజ్ అధికారులు విధులు నిర్వహిస్తారు. సెబ్ రద్దయిన తర్వాత తూర్పుగోదావరి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా నియమితు లైన సీహెచ్ లావణ్య విధుల్లో చేరారు. అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా నాగరాహుల్ వస్తున్నారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయానికి బొమ్మూరు వైటీసీలో ఓ చిన్న గదిని కేటాయించారు. ఇక్కడి నుంచి కార్యకలాపాలు కష్టమైన పని. అందువల్ల కలెక్టర్ అనుమతితో ఈఎస్ నివాసంతోపాటు ఈఎస్, ఏఈఎస్ కార్యాలయాలకు ప్రైవేటు భవనం వెతుకుతున్నారు.

నేడో రేపో నోటిఫికేషన్

పలు రాష్ట్రాల్లో అధ్యయనం మేరకు మంత్రివర్గ ఉప సంఘం సిఫార్స్ నివేదిక ప్రభుత్వానికి వెళ్లింది. దీని ఆధారంగా ప్రభుత్వం కొత్తమద్యం పాలసీపై నిర్ణయాలు తీసుకుంటోంది. నేడో రేపో కొత్త మద్యం పాలసీపై నోటిఫికేషన్ వెలువడే అవకాశం కనిపిస్తోంది. తూర్పుగోదావరి జిల్లాలో 146 మద్యం షాపులకు 16 గీత కార్మికులకు రిజర్వు చేశారు. మొత్తం 162 షాపులకు నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. కాకినాడ జిల్లాలో 154 మద్యం షాపులకు 17 గీత కార్మికులకు రిజర్వు చేశారు. మొత్తం 171 షాపులు కేటాయించనున్నారు. కోనసీమజిల్లాలో 150 మద్యం షాపులకు 19 గీత కార్మికులకు రిజర్వు చేశారు. మొత్తంగా 169 షాపులు కేటాయిస్తారు. ఉమ్మడి జిల్లాలో 502 షాపులు ఏర్పాటు చేయనున్నారు. ఎక్సైజ్ శాఖలోని 'జీరో' బదిలీల్లో భాగంగా అందరికీ స్థాన మార్పిడి జరుగుతోంది. సెబ్ నుంచి మాతృశాఖకు వచ్చిన 80మందితో సహా అందరినీ బదిలీ చేస్తు న్నారు. బదిలీ అవుతున్న వారిని వెంటనే రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశిస్తున్నారు. దీంతో దాదాపు పది నుంచి 15 రోజుల్లో ప్రైవేటు మద్యం షాపులు అందుబాటులోకి రానున్నాయని తెలుస్తోంది.

కొత్తగా ప్రైవేటు మద్యం షాపులు రానున్నాయి. జగన్ పిచ్చి మందు మరో 15 రోజుల్లో కనిపించకుండాపోతోంది. అంతర్జాతీయ కంపెనీలు తయారు చేసే బ్రాండ్లు(పాత బ్రాండ్లు) రానున్నాయి. జగన్ ప్రభుత్వంలో ప్రభుత్వ మద్యంషాపులు కావడంతో అమ్మిందే మందుగా చలామణీ అయ్యింది. ఇప్పుడు ప్రైవేటు షాపులు రానుండడంతో పోటీ పెరగనుంది. ఈ షాపుల్లో అన్నిబ్రాండ్లూ అందుబాటులో ఉంటాయి. ఎలాంటి అక్రమాలకూ తావు ఇవ్వకూడదని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. సాధారణంగా ఎంఆర్పీ కంటే ఎక్కువకు అమ్మడం, పెగ్గుల్లో తేడా, బ్రాండ్ మిక్సింగ్ వంటివి జరుగుతుంటాయి. వీటిని అరికట్టేందుకు పలు జిల్లాలకు ప్రత్యేకంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ ఏర్పాటు చేశారు. దీనికి జిల్లా అధిపతిగా ఉన్నతాధికారి ఉంటారు. తూర్పుగోదావరిజిల్లాకు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్

ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్

అసిస్టెంట్ కమిషనర్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరి ంటెండెం ట్, ఇన్‌స్పెక్టర్, ఎస్ఐ, సిబ్బందితో కలిపి సుమారు 15మందితో ఓ విభాగం ఉంటుంది. మద్యం అమ్మకాల్లో అక్రమాలు, నాటుసారాను అరికట్టడం, మాదకద్రవ్యాల పనిపట్టడంపైనే ఈ వింగ్ పనిచేస్తోంది. ప్రధానంగా ప్రొహిబిషన్, ఎక్సైజ్, ఎన్‌డీపీఎస్ చట్టాల కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తారు. ఈ విభాగం విజయవాడలోని ఎక్సైజ్ కమిషనర్‌కి జవా బు దారీగా ఉంటుంది. అందువల్ల స్థానిక అధికారుల ప్రమేయం ఉండ దు. దీంతో అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి కూడా కార్యాలయం ఏర్పాటు అవసరం ఉంది.

లైసెన్స్ ఫీజు ఇలా..

స్థానిక సంస్థ(యూఎల్‌బీ)ల్లోని జనాభా ఆధారంగా మొదటి ఏడాది లైసెన్సు ఫీజును ఖరారు చేస్తారు. జిల్లా కేంద్రమైన రాజ మ హేంద్ర వరంలో మొదటి ఏడాది లైసెన్సు ఫీజు రూ..85 లక్షలుగా నిర్ణయించే అవకాశం ఉంది. వాస్తవానికి 5లక్షల పైబడి జనాభా ఉంటే రూ.85 లక్షలుగా లైసెన్సు రుసుం ఉండే విధంగా స్లాబులు ప్రతిపాదించారు. రెండేళ్లపాటు మనుగడలో ఉండే లైసెన్సుకు 2011జనాభాను ప్రాతిపదికగా తీసుకొని 2024కి పెరుగుదల అంచనా వేస్తారు. దానికి అనుగుణంగా లైసెన్సు ఫీజు నిర్ణయిస్తారు. ఈ మేరకు ఈనెల 18న ఉత్తర్వులు వెలువ డ్డాయి. వాటి ప్రకారం ఉమ్మడి తూర్పులో 2024కి అంచనా వేసిన జనా భా సంఖ్య, లైసెన్సు ఫీజు ఈ క్రింది విధంగా ఉండే అవకాశం ఉంది. నిడదవోలు 543, రామచంద్రాపురం కేవలం 368మంది జనాభా అంచ నాలో పెరుగుదలవల్ల స్లాబు మారిపోయి 50 వేల సంఖ్యను దాటడంతో రూ.10 లక్షల లైసెన్సు ఫీజు పెరిగిపోయింది.

ఊరు	2011జనాభా	2024అంచనా	లైసెన్సు ఫీజు
కాకినాడ	325855	375945	రూ.65లక్షలు
పెద్దాపురం	49477	57083	రూ.65లక్షలు
తుని	53425	61637	రూ.65లక్షలు
ఏలేశ్వరం	32084	37016	రూ.55లక్షలు
సామర్లకోట	56864	65605	రూ.65లక్షలు
పిఠాపురం	52360	60409	రూ.65లక్షలు
గొల్లప్రోలు	23882	27553	రూ.55లక్షలు
అమలాపురం	53231	61414	రూ.65లక్షలు
రామచంద్రాపురం	43657	50368	రూ.65లక్షలు
మండపేట	53633	61877	రూ.65లక్షలు
ముమ్మిడివరం	25355	29253	రూ.55లక్షలు
రాజమండ్రి	579802	668929	రూ.85లక్షలు
కొవ్వూరు	39667	45765	రూ.55లక్షలు
నిడదవోలు	43809	50543	రూ.65లక్షలు

. 10 వేల లోపు జనాభా ఉంటే రూ.50 లక్షలు, 50 వేల లోపు అయితే రూ.55 లక్షలు, 5 లక్షల లోపు అయితే రూ.65 లక్షలు, 5 లక్షలు దాటితే రూ.85 లక్షలు, స్థానిక సంస్థల జనాభా ఆధారంగా 2011 జనాభా తీసుకుని 2024కి ఎంత పెరిగి ఉండొచ్చనే అంచనా

అబ్బో తాడిచెట్టూ...

తాడి చెట్టు జమ్మలభాగం నుంచి వచ్చిన మొక్కలు



గేదెల్లంక ఉత్తర వాహినిలో తాడిచెట్టు జమ్మ లు(ఆకు మొదలు భాగం) నుంచి మొక్కలు వస్తున్న దృశ్యం



ముమ్మిడివరం, సెప్టెంబరు 29: తాడి చె ట్టు జమ్మలు (ఆకు మొదలు భాగం) నుంచి మొక్కలు వచ్చి పలువురిని ఆకర్షిస్తున్నాయి. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ము మ్మిడివరం మండలం గేదెల్లంక గ్రామంలోని ఉత్తరవాహిని నదీతీరంలో ఐదు లేదా ఆరు సంవత్సరాల వయసు గల తాడిచెట్టు జమ్మల భా గం నుంచి సుమారు పది వరకు కొమ్మలుగా వచ్చాయి. దీంతో స్థానికులు దీన్ని వింతగా భావి స్తున్నారు. ఉత్తరవాహిని గోదావరినదీ చెంతన శివుని విగ్రహం సమీపంలో ఉన్న తాడిచెట్టుకు ఈవిధంగా జమ్మల నుంచి కొమ్మలు రావడం వింతగా ఉంది. గ్రామంలోని పలువురు తాడిచెట్టు ను చూసి ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. సాధారణంగా కొబ్బరిచెట్టుకుగానీ తాడిచెట్టుకుగానీ నాలు గు లేదా మూడు తలలు ఏర్పడడం సహజం. ఇతరజాతి మొక్కలకైతే శాఖోపశాఖలుగా మొక్క లు వస్తాయి. తాడిచెట్టు జమ్మల భాగంనుంచి మొక్కలు రావడాన్ని చిత్రంగా భావిస్తున్నారు.

చీరమేను వచ్చేసింది..

● యానాం మార్కెట్లో పెద్ద క్యారేజ్ 5,300, చిన్న క్యారేజ్ 3,500



యానాం మార్కెట్లో వేలంపాటలో పెట్టిన చీరమేను

యానాం, సెప్టెంబరు 29: యానాం లో మార్కెట్లోకి చీరమేను వచ్చేసింది. యానాం, గోదావరి జిల్లా వాసులకు, మాంసాహార ప్రియులు ఎంతో ఇష్టంగా తినే చీరమేను శీతకాలం ప్రారంభంలో, ఎక్కువగా దీపావళి ముందుగా దొరు కుతుంది. ముఖ్యంగా తూర్పుగాలుల సమయంలో చీరమేను మత్స్యకారులకు దొరుకుతుంది. తూర్పుగాలుల సమ యంలో నీటి అడుగుభాగం నుంచి ఉపరితలం (నీటిపైకి)మీద కు చేరుకుంటాయి. ఇవి చాలా చిన్నగా వేళ్ల సందులు, వలలోంచి జారిపోయేంత చిన్నగా ఉండటంతో గతంలో చీరలతో మాత్రమే పట్టేవారు. కాలక్రమేనా వాటికి సంబంధించిన చిన్నచిన్న వలలు రావడంతో వాటితో ఇప్పుడు పట్టుకుంటున్నారు. ఆదివారం సాయంత్రం యానాం మార్కెట్‌లోకి రెండు క్యారేజ్‌ల చీర మేను వచ్చింది. దీనిని మార్కెట్‌లో చేపలు విక్రయించే నాటి పార్వతి పెద్ద క్యారేజ్ రూ.5300 లకు, చిన్న క్యారేజ్ రూ.3500లకు పాటలో దక్కించుకున్నారు.

రావులపాలెంలో చిరుత కలకలం

● గౌతమి గోదావరి లంకల్లో చిరుత కనిపించిందంటూ హల్‌చల్

రావులపాలెం, సెప్టెంబరు 29: రావులపాలెం గౌతమి వంతెన సమీపంలోని లంకల్లో చిరుత కనిపించిందంటూ ఆదివారం సోషల్ మీడియాలో ప్రచారం హల్‌చల్ చేసింది. ఈ ప్రచారాన్ని అధికారులు కొట్టిపారేశారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో కొంతకాలం నుంచి చిరుత పులి సంచారంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్న సంగతి తె లిసిందే. ఆదివారం తెల్లవారుజామున చేపలవేటకు వెళ్లిన మత్స్యకారులు గంగరాజు, వెంకటేశ్వరరావు గౌతమి వంతెన సమీపంలోని లంకల్లో చిరుత పులి కనిపించిందని చెప్పినట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. దీంతో అప్రమత్త మైన అధికారులు ఆ ప్రాంతంలో పరిశీలించారు.

వదంతులు నమ్మొద్దు.. డీఎఫ్‌వో ప్రసాద్

చిరుతపులి సంచారమంటూ వస్తున్న వదంతులను నమ్మొద్దని డీఎఫ్‌వో ప్రసాద్ అన్నారు. చిరుతపులి కనిపించిం దని ప్రచారం జరుగుతున్న ప్రాంతంలో పరిశీలించగా అక్కడ ఎటువంటి ఆధారాలు లభ్యం కాలేదన్నారు. అయితే సోమవారం ఉదయం పూర్తిస్థాయిలో మరోసారి పరిశీలిస్తామని వదంతులు నమ్మొద్దని ఆయన తెలిపారు.



చిరుత కలకలంతో రావులపాలెం గౌతమి వంతెనపై గుమ్మిగూడిన వాహనదారులు, ప్రయాణికులు

వేట్లపాలెంలో పట్టపగలే చోరీ

● రూ.15 లక్షల విలువైన బంగారపు అభరణాలు, లక్ష నగదు అపహరణ

సామర్లకోట, సెప్టెంబరు29: కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెం గ్రామంలో బేతాళగుడి వెనుక జొన్నలదొడ్డికి వెళ్లే రోడ్డులో గుణ్ణం సాయిబాబు ఇంట్లో ఆదివారం పట్టపగలే ఉదయం పది పదిన్నర మధ్యలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో తలుపులు తెరిచి బీరువాలోని 200 గ్రాముల బంగారపు ఆభరణాలు, రూ.లక్ష నగదును దొంగలు దోచుకుపోయారు. జనసమర్థంగల వీధిలో పట్టపగలే ఈ భారీ చోరీ జరగడంతో గ్రామం అంతటా ఉలిక్కిపడింది. వివరాల్లోకి వెళితే ఇంటి యజమాని సాయిబాబు తమ ఇంటి పక్కవీధిలో ఒక కుటుంబాన్ని పరామర్శించేందుకు తలుపుల తాళాలువేసి సుమారు అరగంట అనంతరం ఇంటికి వచ్చేసరికి తలుపులు తెరిచి ఉండడం, బీరువాలోని బాక్సులు చిందరవందరగా ఉండడాన్ని గుర్తించి ఆభరణాలు, నగదు కోసం వెతికినప్పటికీ అవి కనిపించకపోవడంతో అపహరణకు గురైనట్లు సామర్లకోట పోలీసులకు ఫిర్యాదు చేశారు. సామర్లకోట పోలీసులతో బాటూ పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు, సామర్లకోట సీఐ ఏ.శ్రీకృష్ణభగవాన్‌లు సంఘటనకు దారితీసిన పరిస్థితులపై ఇంటి యజమాని, బాధితుడు సాయిబాబు నుంచి సమాచారాన్ని సేకరించారు. కాకినాడ నుంచి పోలీసు జాగిలాలను రప్పించి దర్యాప్తు నిర్వహించారు. ఇంటి వెనుక నుంచి ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు ఆ సమయంలో వచ్చినట్లు గుర్తించారు. స్థానికులు అందించిన సమాచారాన్ని సైతం పోలీసులు సేకరించారు. సమీప ఇళ్లల్లో ఉన్న సీసీ కెమెరాలలో నిక్షిప్తమైన గుర్తు తెలియని వ్యక్తుల సమాచారాన్ని పోలీసులు సేకరించారు. సీసీ కెమెరాలలో లభించిన సమాచారం మేరకు చోరీకి పాల్పడిన వ్యక్తులు వేట్లపాలెం గ్రామానికి చెందిన వారేనని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. బాధితుడు సాయిబాబు ఫిర్యాదు మేరకు సామర్లకోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

80 గ్రాముల బంగారు నగల చోరీ

తొండంగి, సెప్టెంబరు29: కాకినాడజిల్లా తొండంగి మండలం బెండపూడి శివారు గోడేవారి తోటలోని ఒక ఇంట్లో 80 గ్రాముల బంగారు నగలను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు తొండంగి ఎస్ఐ జగన్మోహన్ తెలిపారు. వివరాల ప్రకారం... విశాఖపట్నంలో కన్సల్టెన్సీ నిర్వహిస్తున్న గంటా జగదీష్ ప్రసాద్ ఈనెల 26న గురువారం కుటుంబ సభ్యులతో కలిసి తిరుపతి యాత్రకు వెళ్లి ఆదివారం తిరిగి వచ్చారు. ఇంటి తాళాలు తెరచి ఉండడంతో పరిశీలించగా అప్పటికే ఇంట్లో ఉన్న బీరువా తాళాలు పగలగొట్టి 80 గ్రాముల బంగారు నగలను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు కుటుంబ సభ్యులు గుర్తించారు. వీటి విలువ రూ.2లక్షలు ఉంటుందని తెలిపారు. బాధి తులు ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. క్లూస్‌టీం పరిశీలన జరిపిందని, తుని రూరల్ సీఐ చెన్నకేశవరావు సంఘటనా స్థలాన్ని పరిశీలించి తగు సూచనలుచేసి నట్లు జగన్మోహన్ తెలిపారు.

మోటార్‌సైకిల్‌తో చెట్టును ఢీకొని వ్యక్తి మృతి

● పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన వ్యక్తిగా గుర్తింపు

గొల్లప్రోలు, సెప్టెంబరు 29: గొల్లప్రోలు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి మోటారుసైకిల్ చెట్టు ఢీకొన్న ఘటనలో ఏలూరు జిల్లాకు చెందిన వ్యక్తి మరణించాడు. ఏలూరు జిల్లా లింగంపాలెం మండలం ధర్మాజీగూడేనికి చెందిన అక్కిరాజు శ్రీనివాసరాజు మోటార్‌సైకిల్‌పై కత్తిపూ డి నుంచి పిఠాపురం వైపునకు వస్తున్నాడు. గొల్లప్రోలు బైపాస్ రోడ్డులో రాయవరం జంక్షన్ దాటిన తర్వాత అదుపుతప్పి చెట్టును ఢీకొన్నాడు. రక్తపు గాయాలతో ఉన్న అతడు రోడ్డు పక్కన పడి ఉండడంతో హైవే మొబైల్ పోలీసులు అతడిని పిఠాపురం ప్రభుత్వాస్పత్రికి తరలించా రు. అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. దీంతో బంధువులకు సమాచారం ఇచ్చినట్లు గొల్లప్రోలు పోలీసులు తెలిపారు.

అర్హులైన క్రీడాకారులకు అన్యాయం

● బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు కనకాల



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కనకాల

రామచంద్రపురం(ద్రాక్షారామ), సెప్టెంబరు 29: బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఇన్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్ష, కార్యదర్శులు టి.చెంగల్రాయుడు, గన్నమని చక్రవర్తిలు అర్హులైన క్రీడాకారు లకు అన్యాయం చేస్తున్నారని ఉమ్మడి తూర్పుగోదావరి బా స్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు కనకాల వెంకటేశ్వర రావు, ఇతర కార్యవర్గ సభ్యులు ఆరోపించారు. ఆదివారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమజిల్లా రామచంద్రపురంలోని రాజగోపాల్ ఫంక్షన్ హాలులో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఎం.సత్యనారాయణ, కె.పురుషోత్తమరావు, గుబ్బలరాజు, పుప్పాల వెంకటరమణ, కోశాధికారి ఎన్‌వీవీ శ్రీనివాస్‌లతో క లసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లా డారు. బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఇన్ ఏపీ అధ్యక్ష, కార్యద ర్శుల వైఖరితో రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో అసోసియేషన్లు రెండు గా చీలిపోయాయన్నారు. బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఇన్ ఏపీకి ఏపీ ఒలింపిక్ అసోసియేషన్ గుర్తింపు కూడా లేదన్నా రు. నకిలీ జనన ధ్రువీకరణ పత్రాలతో 17 మంది క్రీడాకారు లను వివిధ వయస్సు గ్రూపులలో ఆడించి అర్హులైన క్రీడాకా రులకు అన్యాయం చేశారని ఆరోపించారు. జనన ధ్రువీకరణ పత్రాలపై సమాచార చట్టం ద్వారా నకిలీ జనన ధ్రువీకరణ పత్రాలుగా నిరూపణ జరిగిందని దీంతో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఏపీకి ఫిర్యాదు చేసిన గత ప్రభుత్వ పెద్దల అండదండలతో ఎటు వంటి చర్యలు తీసుకోలేదన్నారు. వీటిపై రాష్ట్ర హైకో ర్టును ఆశ్రయించామన్నారు. కేసు విచారణలో ఉందని తెలి పారు. అదేవిధంగా అమలాపురంలో 2018 ఏప్రిల్‌లో నిర్వ హించిన 4వ అంతర్ జిల్లా బాస్కెట్‌బాల్ పోటీలకు సంబం ధించి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఏపీ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఇన్‌ఏపీ బ్యాంకు ఖాతాకు రూ.1.25లక్షలు నగదు బదిలీ చేసిం దన్నారు. సదరు మొత్తం జిల్లా అసోసియేషన్‌కు ఇవ్వకుండా నగదు మంజూరు కాలేదని, వెనక్కి వెళ్లిపోయాయని అసోసి యేషన్ సభ్యులు, టోర్నమెంటు నిర్వాహకులను గన్నమని చక్రవర్తి మభ్యపెట్టే ప్రయత్నం చేశారనిఆరోపించారు. బాస్కె ట్‌బాల్ అసోసియేషన్ ఇన్ ఏపీకి శాప్ గుర్తింపు 2021తో ము గిసిందన్నారు. శాప్ గుర్తింపులేని అసోసియేషన్స్ ద్వారా 2022-2023 జాతీ యస్థాయి పోటీలలో పాల్గొనే క్రీడాకారులు సర్టిఫికెట్స్ ఏపీలో ఏ విధమైన స్పోర్ట్స్ కోటాకి వర్తించకుండా పోయాయన్నారు. ఎంతో కష్టపడి టోర్నమెంట్లు ఆడిన క్రీడాకా రులకు స్పోర్ట్స్ కోటా వర్తించకపోవడానికి కారణం చెంగల్రా యుడు, చక్రవర్తిలో కారణమని ఆరోపించారు. వీరిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఏపీ టైలర్స్ రాష్ట్ర అధ్యక్షుడిగా మల్లికార్జునరావు

రాజమహేంద్రవరం సిటీ, సెప్టెంబరు29: ఏపీ టైలర్స్ సొసైటీల సమా ఖ్య రాష్ట్ర కార్యవర్గ ఎన్నిక ఆదివారం తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్ర వరం అన్నపూర్ణమ్మపేటలోని నగర నాయీబ్రాహ్మణ అసో సియేషన్ హా లులో జరిగింది. రాష్ట్ర అధ్యక్షుడిగా పొగులమల్లి మల్లికార్జునరావు(ఒంగోలు), కార్యదర్శిగా డీఎస్ఎస్ సుబ్రహ్మణ్యం (కాకినాడ), కోశాధికారిగా బసవ దుర్గా రావు (విజయవాడ)ను ఎన్నుకున్నారు. మిగిలిన కార్యవర్గాన్ని త్వరలో ఎన్ను కుంటామని వారు ప్రకటించారు. అధ్యక్షకార్యదర్శులు మాట్లాడుతూ టైలర్స్ ఫెడరేషన్ ఏర్పాటు కోసం సొసైటీలు ఈ సమావేశం ఏర్పాటు చేసుకుని ప లు తీర్మానాలు చేసుకున్నట్టు చెప్పారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా రాష్ట్ర నాయకత్వం పనిచేస్తుందన్నారు. కాగా ఈ సమావేశానికి ఏపీ టైలర్స్ కోఆపరేటివ్ సొసైటీలు జిల్లాల వారీగా 206 సొసైటీల వారు హాజరైనట్లు చెప్పా రు. సమావేశంలో పాపారావు, సత్యనా రాయణ, దొడ్డి నాగేశ్వరరావు, బత్తుల కొండలరావు, వానపల్లి ప్రసాదరావు, కోనా రమేష్, గంగరాజు, జక్కంశెట్టి స్వామి, కోసన మురళీకృష్ణ, కామేశ్వర రావు, దొంగ సత్యనారాయణ, పీటీ మూర్తి, నెలటూరు సత్యనారాయణ, గో పాలకృష్ణ పాండా, అమీర్ జానీ, పట్టాల అంజిబాబు, ఒంపోలు పోసిబాబు, పడవల సత్యనారాయణ పాల్గొన్నారు.



టైలర్స్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గం


చెస్‌లో గోల్డ్‌మెడల్ సాధించిన గంగాధర్

సర్పవరంజంక్షన్, సెప్టెంబరు 29: జాతీయస్థాయి చెస్ పోటీల్లో కాకినాడరూరల్ పి.వెంకటాపురం కేంద్రీయ విద్యాల య పదో తరగతి విద్యార్థి సూరాడ యశస్వి సత్యగంగాధర్ గోల్డ్‌మెడల్ సాధించాడు. ఇటీవల గుజరాత్ రాష్ట్రం అహ్మదా బాద్‌లో జరిగిన 53వ కేంద్రీయ విద్యాలయాల 2024-25 జాతీయస్థాయి చెస్ స్పోర్ట్స్‌మీట్‌లో యశస్వి సత్య గంగాధర్ పాల్గొన్నాడు. ఈ స్పోర్ట్స్ మీట్‌లో 25 రీజియన్స్ నుంచి సుమారు 120మంది విద్యార్థులు చెస్ పోటీల్లో పాల్గొన్నారు. ఇందులో తెలంగాణా, ఏపీ రీజన్‌కు చెందిన యశస్వి సత్య గంగాధర్ 5 రోజుల పాటు జరిగిన టోర్నీలో 9 రౌండ్లలో 7.5 పాయింట్లు సాధించి మొదటిస్థానంతో జాతీయ స్థాయిలో గోల్డ్‌మెడల్ సాధించాడు. ఇతను గతంలో రెండుసార్లు ఈ జాతీయ టోర్నీలో పాల్గొనగా మొదటిసారి 4వ స్థానం సాధించి స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఎ ఫ్ఐ)కి ఎంపికయ్యాడు. రెండోసారి 5వ స్థానంలో నిలిచాడు. ఈసారి 2024-25 స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొని తన మెదడుకి మరింత పదును పెట్టి, చెస్‌లో ఎదుటివారి ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ చెక్ పెట్టడంతో జాతీయ స్థాయి చెస్ చాంపియన్‌గా యశస్వి సత్య గంగాధర్ నిలిచి గోల్డ్‌మెడల్ సొంతం చేసుకున్నాడు. గోల్డ్‌మె డల్ సాధించి కాకినాడ కేంద్రీయ విద్యాలయ పేరు ప్రతిష్టలను జాతీ యస్థాయిలో ఇనుమ డింపచేసిన గంగాధ ర్‌ని ప్రిన్సిపాల్ బి. శేఖర్, ఇతర ఉపాధ్యాయులు అభినం దించారు.



గోల్డ్‌మెడల్‌తో సూరాడ యశస్వి సత్య గంగాధర్

హాకీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా రవిరాజు



కాకినాడ అర్బన్, సెప్టెంబరు 29: గుంటూరులో ఆది వారం జరిగిన హాకీ రాష్ట్ర సంఘ సమావేశంలో డీఎస్ఏ సీనియర్ హాకీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమితుల య్యారు. ఉప్పాడ కొత్తపల్లి ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడిగా, వ్యాయామ ఉపాధ్యాయ సంఘ జిల్లా అధ్యక్షుడిగా రవిరాజు సేవలందిస్తున్నారు. ఉమ్మడి జిల్లా హాకీ జట్టు శిక్షకుడిగా 24ఏళ్లగా జట్టు విజయానికి ఆయన కృషి చేస్తున్నారు. ఆయన ఎంపికపట్ల డీఎస్ఏ సీఈవో బి.శ్రీనివాసకుమార్ అభినందనలు తెలిపారు.

అన్నవరంలో19 మంది ఉద్యోగులు బదిలీ

అన్నవరం, సెప్టెంబరు 29: అన్నవరం దేవస్థానంలో ఏఈవో, సూపరింటెండెంట్ క్యాడర్‌లలో ఉన్న 19మంది ఉద్యోగులను అంతర్గత బదిలీలు చేస్తూ ఆదివారం ఈవో రామచంద్రమోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. సహాయ కమిషనర్ సీహెచ్ రామ్మోహనరావుకు వ్రతాలు, పరిపాలన విభాగం, ఆలయ విభాగానికి ఏఈవో కొండలరావు, రిసెప్షన్ సూపరింటెండెంట్‌గా బలువు సత్యశ్రీనివాస్, అన్నదాన విభాగ సూపరింటెండెంట్‌గా కృష్ణప్రసాద్, అనకాపల్లి ప్రసాద్‌కు అదనంగా 1500, 2000 వ్రతాలు, పి.వెంకటరమణకు లీజుల విభాగం కేటాయించారు. దేవస్థానం పీ ఆర్వోగా విజయవాడనుంచి బదిలీపై వచ్చిన వెంకటరెడ్డికి విధులు కేటాయించారు.



నో రిజర్వేషన్

● దూరప్రాంతాల నుంచి స్వస్థలాలకు వచ్చే దారేది
● సంక్రాంతి సమయంలో రైళ్ల రిజర్వేషన్లు ఫుల్
● మూడున్నర నెలల ముందే రిగ్రెట్
● ప్రత్యేక రైళ్లు వేస్తేనే మిగిలిన వారికి అవకాశం
● లేకుంటే బస్సులు, కారుల్లో రావాల్సిందే

సంక్రాంతి పండుగ వచ్చిందంటే చాలు ఎక్కడ ఉన్నా స్వస్థలాలకు వచ్చేందుకే మొగ్గు చూపిస్తారు. అందుకు తగ్గట్టుగానే ముందస్తు ఏర్పాట్లుల్లో ఉంటా రు. మూడున్నర నెలలు ముందుగానే రైళ్లల్లో రిజర్వేషన్‌కు అవకాశం ఉండడంతో అం దరూ ముందుగానే బుకింగ్ చేసుకోవడంతో ఆ సమయంలో జిల్లాకు వచ్చే ఏ రైళ్లలోనూ సీట్లు లేవు. కనీసం వెయిటింగ్ లిస్టులో కూడా బుక్ చేసుకునే అవకాశం లేకుండా రిగ్రెట్ చూపిస్తున్నాయి.

పిఠాపురం, సెప్టెంబరు 29: ఏటా సంక్రాంతి పండుగకు హైదరాబాదులో ఉద్యోగాలు, వృత్తి, వ్యాపారాలు రీత్యా స్థిరప డిన వారంతా స్వస్థలాలకు వస్తూ ఉంటారు. కాకినాడజిల్లా లోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు అక్కడ అధికంగా ఉన్నారు. వీరంతా పండుగ వేళ తమ ఇళ్లకు వచ్చి కొన్నిరోజు లపాటు కుటుంబసభ్యులు, బంధుమిత్రులతో ఆనందంగా గడిపి వెళ్తా ఉంటారు. ఇందుకుగాను ముందుగానే ప్లానింగ్ చేసుకుంటారు. ప్రయాణంలో ఇబ్బంది లేకుండా రైళ్లల్లో రిజరే ్వషన్లకు అధిక ప్రాధాన్యమిస్తారు. సాధారణంగా పిల్ల లతోపాటు పెద్దలకు ఈ సమయంలో సెలవులు ఉంటాయి. అవసరానికి అనుగుణంగా సెలవులు పెట్టుకుని మరీ ఇక్కడా పండుగ జరుపుకునేందుకు వస్తారు. ఈసారి 2025, జనవరి 11వతేదీ శనివారం సెకండ్ సాటర్‌డే, 12వతేదీ ఆదివారం కావడంతో స్వస్థలాలకు వచ్చేవారిలో మరింత జోష్ నింపింది. 10వతేదీ రాత్రి బయలుదేరి 11వతేదీకి స్వస్థలాలకు చేరు కుంటే ఐదు నుంచి గరిష్ఠంగా 8రోజులు గడిపే సమయం ఉండడంతో ఈసారి మరింత ఎక్కువగా స్వస్థలాలకు వచ్చే వారు ఉంటారని భావిస్తున్నారు.

అప్పుడే అన్ని ఫుల్.. రిగ్రెట్

హైదరాబాద్‌నుంచి కాకినాడ జిల్లాలోని కాకినాడ, సామర్ల కోట, పిఠాపురం, అన్నవరం, తుని రైల్వేస్టేషన్లల్లో ప్రధాన రైళ్లు ఆగుతాయి. ఈ ప్రాంతాలవారే గాకుండా అన్ని ప్రాంతాల వారు ఈ స్టేషన్లలో దిగి తమ గ్రామాలు, పట్టణాలు చేరు కుంటారు. ఇందుకుగాను వారంతా రైళ్లల్లో రిజర్వేషన్లు ఎప్పు డు ఓపెన్ అవుతాయని ఎదురుచూస్తూ ఉంటారు. నాలుగు నెలలు ముందుగానే రిజర్వేషన్లు చేసుకునే అవకాశం ఉండ డంతో టిక్కెట్లు బుకింగ్ ప్రారంభం కాగానే అందరూ ఒకేసారి బుకింగ్ చేయడంతో అన్నిరైళ్లల్లో రిజర్వేషన్లు ఫుల్ అయ్యా యి. గోదావరి, గౌతమి, విశాఖ, గరీబ్‌రథ్, విశాఖ ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో 10, 11, 12వ తేదీల్లో స్లీపర్, థర్డ్ ఏసీ, ఎకానమీ, సెకండ్ ఏసీ క్లాసుల టిక్కెట్లు ఫుల్ అయి రిగ్రెట్ చూపిస్తున్నాయి. ఇక ఈ తేదీల్లో రిజర్వేషన్లు చేసుకునే వీలు కూడా ఉండదు. 13వతేదీకి వెయిటింగ్ లిస్టు అధికంగానే ఉంది. వీటితోపాటు మహబూబ్‌నగర్-విశాఖ, కోణార్క్, జన్మ భూమి, వందేభారత్, కోకనాడ ఎక్స్‌ప్రెస్‌లు, పగటిపూట వచ్చే ఈస్టుకోస్టు, షిర్డీ ఎక్స్‌ప్రెస్‌లు, ఇతర సూపర్‌ఫాస్టు రైళ్లకు 10, 11, 12వ తేదీల్లో టిక్కెట్లు అందుబాటులో లేవు. అత్యధికులు 10, 11, 12వతేదీల్లో వచ్చేందుకే మొగ్గుచూపడం, 10వ తేదీ సాయంత్రం ఆఫీసు ముగియగానే వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆ తేదీల్లో సాయంత్రం సమయంలో ఉన్న రైళ్లలో రిజర్వేషన్లు రిగ్రెట్ చూపిస్తున్నాయి.

తత్కాల్ లేదా ప్రత్యేక రైళ్లు వేస్తేనే..

రైళ్లల్లో రిజర్వేషన్లు అన్నీ ఫుల్ కావడంతో హైదరాబాదు నుంచి స్వస్థలాలకు వచ్చే వారు ఇతర ప్రత్యామ్నాయాల కంటే రైల్వేశాఖ ప్రకటించే ప్రత్యేక రైళ్లపైనే ఆసక్తి చూపిస్తు న్నారు. ప్రయాణం సులభతరంగా ఉండడం, భద్రతా రీత్యా ఇదే మంచిది కావడంతో స్పెషల్ రైళ్లు లేదా తత్కాల్‌లో టిక్కె ట్లు తీసుకోవాలని భావిస్తున్నారు. రైళ్లల్లో దొరకకుంటే బస్సుల్లో రావాలని భావిస్తున్నారు. అవీ దొరకకుంటే సొంత వాహనాలపై లేకుంటే ఇక్కడకు వచ్చి తిరిగేందుకు వీలుగా అద్దె వాహనాలు పెట్టుకుని రావాలని యోచిస్తున్నారు. రైళ్లలో రిజర్వేషన్లు వెంటనే అయిపోతాయని భావించలేదని పలు వురు ఉద్యోగస్తులు తెలిపారు. ఎన్ని వ్యయప్రయాసలకు గురైనా ఇంటికి వస్తే ఆ ఇబ్బందులు అన్నింటినీ మర్చిపోతా మని వారు చెబుతున్నారు. రైల్వేశాఖ సంక్రాంతిని దృష్టిలో ఉంచుకుని కాకినాడ, విశాఖపట్టణం ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు ప్రకటిస్తే హైదరాబాద్‌లో స్థిరపడ్డ తమకు ప్రయోజనక రంగా ఉంటుందని వారు తెలిపారు.

పండుగకు వెళదామని అనుకున్నా

-గొల్లపూడి హరిహర పవన్ సాయిభాస్కర్, విద్యార్థి వ్యాక్సన్ యూనివర్సిటీ, హైదరాబాదు



హైదరాబాదులో బీబీఎమ్ డిజిటల్ మార్కెటింగ్ కోర్సు చేస్తున్నా. ప్రతి ఏటా సంక్రాంతి సెలవులకు మా స్వస్థలమైన గొల్లప్రోలు వెళుతూ ఉంటా. ఈ సారి నాలుగు నెలలు ముందుగానే రైళ్లల్లో రిజర్వేషన్లు అన్ని ఫుల్ అయిపో యాయి. ఇప్పుడు పండుగకు వెళ్లగలనా లేదా అనుకుం టున్నా. బస్సుల్లో ప్రయత్నించాలి.

క్షణాల్లో టిక్కెట్లు అయిపోయాయి

-ఎస్.ప్రణయ్, సాఫ్ట్‌వేర్ ఉద్యోగి, హైదరాబాదు



సంక్రాంతికి ఇంటికి వెళ్లదామని రిజ ర్వేషన్లు ఓపెన్ కాగానే ప్రయత్నించా. నెట్‌వర్క్ సమస్యతో కలవలేదు. మర లా సైట్ ఓపెన్ అయిన తర్వాత అన్ని వెయిటింగ్ లిస్టును దాటి రిగ్రెట్ చూపి స్తున్నాయి. జనవరి 10,11,12వ తేదీల్లో రిజర్వేషన్‌కు ప్రయత్నిస్తే ఇదే పరిస్థితి ఎదురైంది. బస్సుల్లో ప్రయాణం ఇబ్బందికరంగా ఉంటుంది. ప్రత్యేక రైళ్లు ప్రకటిస్తారని ఎదురుచూస్తున్నా.

తూర్పుగోదావరి
• రాజమహేంద్రవరం సిటీ/ రూరల్ • రాజానగరం • అనపర్తి • కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం
ఆంధ్రజ్యోతి www.andhrajyothy.com

ఏజెన్సీ సమాచారం

నష్ట పరిహారం కోసం దరఖాస్తుకోండి

చింతూరు, సెప్టెంబరు 29: విలీన మండలాలైన చింతూరు, కూనవరం, ఎటపాక, వరరామచంద్రపురం మండలాల్లో వరద కార ణంగా నష్టపోయిన బాధితులందరి అకౌంట్లలో పరిహారం సొమ్ము జమచేస్తున్నట్లు చింతూరు ఐటీడీఏ పీవో అపూర్వభరత్ పేర్కొన్నారు. ఏదేని పరిస్థితిలో వరద బాధితులై ఉండి నష్ట పరిహా రం అందని పక్షంలో ఆయా బాధితులు మంగళవారం వరకు తమ అభ్యర్థనను సచివాలయంలో అందజేయాల్సిందిగా పీవో ఆదివారం ఒక ప్రకట నలో తెలిపారు. ఆ మేరకు ఐటీడీఏ కేంద్రంలో కూడా ఆయా దరఖాస్తులు స్వీకరించేందుకుగాను ప్రత్యేక సెల్‌ని ఏర్పాటు చేశారు.

నేడు రంపచోడవరంలో కలెక్టర్ పర్యటన

● మీ కోసం కార్యక్రమంలో ప్రజల నుంచి సమస్యలపై వినతుల స్వీకారం

రంపచోడవరం, సెప్టెంబరు 29: అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ సోమ వారం రంపచోడవరంలో పర్యటించనున్నారు. రంపచోడవరం ఐటీడీఏ కార్యాల యంలో నిర్వహించే మీ కోసం కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి వినతిప త్రాలను స్వీకరిస్తారని ఐటీడీఏ వర్గాలు పేర్కొన్నాయి. అనంతరం రంపచోడ వరం ఐటీడీఏ పరిధిలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలపైనా, ఇతర శాఖల పనితీ రుపైనా సమీక్ష నిర్వహిస్తారు.

మన్యాన్ని వణికిస్తున్న అల్పపీడన ద్రోణి



మోతుగూడెం, సెప్టెంబరు 29: చింతూరు మండలం మోతుగూడెం అల్పపీడన ప్రభావంతో చత్తీస్‌ఘడ్ పరిసరాలతో బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఏజెన్సీలో ఆదివారం ముసురువాతా వరణం నెలకొంది. దీంతో ఒక్కసా రిగా ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. మరలా ఈ తుఫాన్ ప్రభావం ఎన్ని రోజు లు ఉంటుందో అని లోతట్టు ప్రాంత ప్రజలు భయాందోళన చెందుతున్నా రు. జనజీనజీవనానికి అంతరాయం ఏర్పడగా రోడ్లు చిత్తడిగా మారాయి.

మావోయిస్టులకు వ్యతిరేకంగా స్వచ్ఛందంగా శాంతి ర్యాలీ



మావోయిస్టులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న ఆదివాసీ గిరిజన యువకులు

మోతుగూడెం, సెప్టెంబరు 29: బొడ్డగండి పంచాయతీ డొంకరాయి పోలీస్‌స్టే షన్ పరిధిలో ఉన్న డొంకరాయి వారాంతపు సంతలో మావోయిస్టులు సెప్టెం బరు21 నుంచి అక్టోబరు20 వరకు మావోయిస్టు పార్టీ 20వ ఆవిర్భావ దినో త్సవం సందర్భంగా నిర్వహించే మాస ఉత్సవాలకు వ్యతిరేకంగా, మావోయిస్టు సిద్ధాంతాలకు వ్యతిరేకంగా అల్లూరి ఆదివాసీ యువజన సంఘం గిరిజన అభ్యుదయ సంఘంలోనే గిరిజయువకులు శాంతి ర్యాలీ నిర్వహించారు. గిరిజ నులకు ఉపయోగపడని మావోయిస్టుల వారోత్సవాలు వద్దు, అమాయక గిరిజ నులను ఇన్ఫార్మర్ నెపంతో చంపుతున్నారు. అందుకే వారోత్సవాలు వద్దు, బస్సులు దహనంచేసి మాకు రవాణా సదుపాయం లేకుండా చేస్తున్నారు. అందుకే వారోత్సవాలు వద్దు, రోడ్లు వేస్తున్న యంత్రాలు కాల్చి ఎలక్ట్రికల్ సబ్‌స్టే సన్ పేల్చి మమ్మల్ని అభివృద్ధికి దూరంగా బ్రతకమంటున్నారు. అందుకే వారో త్సవాలు వద్దు, మీ దారికి రావాలని బెదిరించవచ్చు, మా గిరిజనుల సహనం పరీక్షించవచ్చు అన్న అంటూ గిరిజన యువకులు డొంకరాయి వారాంతపు సంతలో నినాదాలు చేసి ర్యాలీ నిర్వహించారు.

జాతీయస్థాయి వ్యవసాయ సంక్షోభ సదస్సు

వరరామచంద్రాపురం, సెప్టెంబరు 29: జాతీయస్థాయి వ్యవసాయ సంక్షోభ సదస్సు కార్యక్రమం ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్ లో జరిగింది. తెలంగాణ, మహారాష్ట్ర, పంజాబ్ మూడు రాష్ట్రాల వ్యవసాయ సంక్షోభం కార్యక్రమంపై రెండు రోజులపాటు మహిళా రైతులపై వ్యవస్థాగత హింస అనే కార్యక్రమంపై వీఆర్‌పురం వ్యవసాయ, సాంఘిక అభివృద్ధి సంస్థ వ్యవస్థాపకుడు ఉండవల్లి గాంధీబాబు మాట్లాడుతూ ఆదివాసీ ప్రాంతంలో సమస్యలు, వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు గురించి మాట్లాడారు. ఆదివాసీ ప్రాంతాలలోని రైతులకు సరైన సమయంలో విత్తనాలు వేయలేక, వేసిన పంటలకు సకాలంలో వర్షాలు లేక దిగుబడులు తగ్గి రైతులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అదీకాక అధిక వర్షాలు, వీటికి తోడు గోదావరి వరదలు, ఈ విపత్తుల కారణంగా పనులులేక వ్యవసాయ కూలీలు ఇబ్బందులకు గురవు తున్నారని ఆయనన్నారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



వీఆర్‌పురం ఎస్ఐగా సంతోష్‌కుమార్

వరరామచంద్రాపురం, సెప్టెంబరు 29: వీఆర్‌పురం నూతన ఎస్ఐగా ఎం.సంతోష్‌కుమార్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు భైరామవ రం మండలంలో పనిచేసి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడు తూ కోడిపందాలు, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా సహించేది లేదన్నారు.

రామకృష్ణా మిషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



రంపచోడవరం, సెప్టెంబరు 29: రాజమండ్రిలోని రామకృష్ణా మఠం ఆధ్వర్యంలో రంపచోడవరంలో ఆదివారం వైద్య శిబిరాన్ని నిర్వహిం చారు. మఠం కార్యదర్శి స్వామి పి.మహరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈశిబి రంలో 200 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వచ్చిన రోగులకు, వారితో వచ్చిన సహాయకులకు మఠం అన్నదానాన్ని నిర్వహించింది. 73మంది రక్తపరీక్షలు, వైద్యులు డా.టి.వి.సుబ్బారావు, డా.రాయుడు శ్రీనివాస్, దాసరి ఉమా మహేష్, డా.సంపత్‌కుమార్ రోగులను పరీక్షించి చికిత్సలు చేశారు. మఠం కోఆర్డినేటర్ కె.శ్రీనివాస్, ఇతర సిబ్బంది, సహాయకులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి పంచాయతీ వైసీపీ ఇన్‌చార్జిగా దుర్గాప్రసాద్

రాజవొమ్మంగి, సెప్టెంబరు 29: రాజవొమ్మంగి పంచాయతీ వైసీపీ ఇన్‌చార్జ్‌గా కనిగిరి దుర్గా ప్రసాద్‌ను నియమిస్తూ వైసీపీ మండలాధ్యక్షుడు సింగిరెడ్డి రామ కృష్ణ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ ఆదేశాల మేరకు కనిగిరి దుర్గ ప్రసాద్‌ను రాజవొమ్మంగి పంచాయతీ ఇంచార్జ్‌గా ప్రకటించనట్లు రామకృష్ణ తెలిపారు.

అభయారాణ్యంలో ఆగని చేపల అక్రమ రవాణా

● పట్టించుకోని అధికారులు

దేవీపట్నం, సెప్టెంబరు 29: ముంపు గ్రామాల్లో గత కొంతరాలం నుంచి మైదాన ప్రాంతాలైన నక్కపల్లి, కొవ్వూరు, పోలవరం తదితర గ్రామాల నుంచి ఇక్కడికి వచ్చి మత్స్య సంపదను అక్రమంగా వేటాడి తరలించేస్తున్నారు. ఈ విషయమై పోలీసు, అటవీ శాఖాధికారులు వేటగాళ్లను హెచ్చరించి పంపించిన ప్పటికీ వారి తీరు మారలేదు. నేషనల్ పార్కు పరిధిలో ఉన్న చిన్నపాటి చేప లను సైతం వేటాడి బయట ప్రాంతాలైన ఒడిస్సా, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలకు తర లించేస్తున్నారు. స్థానికులు కొంతమంది వేటగాళ్లను తీసుకొచ్చి మత్స్య సంప దను తరలిస్తున్నారని వీరిపై అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. అధికా రుల హెచ్చరికలు బేఖాతరు చేసి తరలించుకుపోవడంపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



ఎ.వీరవరం గ్రామంలో చేపల వేటకు సిద్ధం చేసుకున్న బోట్లు



ట్యాంక్ బండ్‌లా..
గోదారి బండ్
ఆహ్లాదకరంగా మారనున్న రాజమహేంద్రవరం



రాజమహేంద్రవరంలో గోదావరి బండ్ రోడ్డు

▸▸ భవిష్యత్‌లో రివర్ ఫ్రంట్ వ్యూ నిర్మాణం
▸▸ రూ.70 కోట్లతో నిర్మాణానికి ప్రతిపాదనలు
▸▸ 2027 పుష్కరాలకు ముస్తాబయ్యేలా యోచన

రాజమహేంద్రవరం సిటీ, సెప్టెంబరు 29: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి రాజధాని హైదరాబాద్‌లో ట్యాంక్ బండ్ అంటే అద్భుతమైన పర్యాటక ప్రదేశం. అదే రీతిలో ఇప్పుడు రాజమహేంద్రవరం గోదావరి బండ్ తయా రుకానుంది. 2003 పుష్కరాలకు సుమారు కిలోమీటరు పొడవున రాజమహేం ద్రవరం గోదావరి బండ్ రోడ్డును, పార్కులను, లైటింగ్ ట్రీలను, బోటింగ్ స్పాట్‌ను ఏర్పాటు చేసి అభివృద్ధి చేశారు. అంతకు ముందు సాధారణ రివిట్ మెంట్ వాల్ ఉండి రోడ్డు ఉండేది. అటుపై గోదావరి బండ్ రోడ్డును వెడల్పు చేసి అభివృద్ధి చేసి పార్కులు నిర్మించాక లుక్ మారింది. సర్ ఆర్థర్ కాటన్, మహాత్మజ్యోతిరావు పూలే, బాపు రమణలు, మహానటుడు ఎస్‌వీ రంగారావు, హాస్యన టుడు రాజబాబు, సుప్రసిద్ధ గాయకుడు ఘంటశాల, ఆంధ్రుల అందాల నటుడు శోభన్‌బాబు, తొలితెలుగు ప్రధాని పీవీ నరసింహరావు, ప్రముఖ చిత్రకారుడు దామెర్ల రామారావు, ఉద్యమకా రుడు సర్దార్ గౌతులచ్చన్న విగ్రహాలతోపాటు ఇటీవల హాస్య నటుడు రేలంగి వెంకట్రామయ్య వంటి మహనీయులు, రచయితలు, కవులు, కళాకారులు, త్యాగధనుల విగ్రహాలతో కొలువుదీరింది. అయితే క్రమేపీ పార్కుల్లో లైటింగ్ ట్రీలు, ఫౌంటేన్ మరుగున పడ్డాయి. మళ్లీ 2027 పుష్కరాల నాటికి ముస్తాబు చేసే యోచనలో నగరపాలక సంస్థ ఉంది.

రివర్ ఫ్రంట్ వ్యూ నిర్మాణానికి చర్యలు

రాజమహేంద్రవరం గోదావరి వెంబడి రివర్ ఫ్రంట్ వ్యూ నిర్మాణం చేస్తే ప్రస్తుతం ఉన్న గోదావరి బండ్ మరింత ఆహ్లాదకరంగా మారుతుంది. ఈ మేరకు సుమారు రూ.70 కోట్ల ప్రతిపాదనలతో నిర్మాణానికి చర్యలు ఆరంభమయ్యాయి. రోడ్ కం రైలు బ్రిడ్జి నుంచి ప్రారంభమై సుమారు కిలోమీ టరన్నర ప్రధాన మంచినీటి విభాగం దిగువ నుంచి పుష్కరాల రేవు వరకు రివర్ ఫ్రంట్ వ్యూను నిర్మించనున్నారు.

బండ్‌పై మరికొందరి విగ్రహాలను ఏర్పాటు చేయాలి



అఖండ గోదావరి మనకు రాజమహేంద్రవరం గోదావరి బండ్ రోడ్డు నుంచే కనిపిస్తుంది. బండ్‌పై మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేశారు. వాటిని చూసినప్పుడు తెలియని తన్మయత్వం కలుగుతుంది. అయితే ఇంకా మరికొందరి ప్రముఖుల విగ్రహాలను ఏర్పాటు చేయాల్సి ఉంది. పాటల రచయిత ఆరుద్ర, తెన్నేటి విశ్వనాథం, ఆంధ్రుల అభిమాన నటుడు అక్కినేని నాగేశ్వరరావు, గోదావరి అందాలను ప్రపంచానికి చూపించిన ఆదుర్తి సుబ్బారావు, ఉమ్మడి జిల్లా వాసులు, నటులు హరనాథ్, అంజలీదేవి, సూర్యకాంతం వంటి నటీనటుల విగ్రహాలను ఏర్పాటు చేస్తే బండ్ మరింత నిండుగా ఉంటుంది. సినీపరిశ్రమ దృష్టి రాజమహేంద్రవరంపై పడుతుంది.

- అడబాల మరిడయ్య, అక్కినేని అభిమాని

ఆర్యాపురం కోఆపరేటివ్ బ్యాంక్.. పేదల బ్యాంక్



మహాజన సభలో పాల్గొన్న మంత్రి దుర్గేష్, ఎమ్మెల్యే గోరంట్ల

▸▸ 105వ మహాజన సభలో మంత్రి దుర్గేష్

రాజమహేంద్రవరం సిటీ, సెప్టెంబరు 29: రాజమహేంద్రవరం కేంద్రంగా నిర్వహిస్తున్న ది ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ పేదల బ్యాంక్ అని రాష్ట్ర పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. స్థానిక వీటీ డిగ్రీ కళాశాలలో ఆదివారం జరిగిన బ్యాంక్ 105వ మహాజన సభకు ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరితో కలిసి ఆయన విచ్చేశారు. ఈ సంద ర్భంగా మంత్రి మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగంలో ఎంతో అనుభవం ఉన్న చ ల్లా శంకర్రావు నేతృత్వంలో ఇతర డైరెక్టర్ల సారథ్యంలో బ్యాంక్ ప్రగతి పథంలో నడుస్తుందని, అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఒకానొక దశలో ఆర్యాపురం బ్యాంక్ ప్రగతి కుంటిపడిపోతుందన్న భయం అందరిలో నున్న సమయంలో రాజకీ యాల్లో పెనుమార్పులు రావడం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావ డంతో బ్యాంక్ పాలకులు అభివృద్ధి సాధించేలా పట్టాలెక్కించారన్నారు. ప్రభు త్వపరంగా బ్యాంక్‌కు అవసరమైన సహకారం అందిస్తామన్నారు. అనంతరం గోరంట్ల మాట్లాడుతూ బ్యాంక్‌ను పాలక మండలి అభివృద్ధి పథంలో నడిపిం చాలన్నారు. కార్యక్రమంలో ఏపీ టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, ఆర్యాపురం బ్యాంక్ ఛైర్మన్ చల్లాశంకర్రావు, వైస్ ఛైర్మన్ పోలాకి పరమేష్, డైరెక్టర్లు యెనుముల రంగబాబు, పడాల శ్రీనివాస్, బుడ్డిగ రవికొం డలరావు, పిల్లి శ్యామ్ పాల్గొన్నారు.

అక్టోబరు 3 నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు

రాజానగరం/దివాన్‌చెరువు, అక్టోబరు 29: మండలంలోని చక్రద్వారబం ధంలో 32వ వార్షిక దేవి నవరాత్రులను అక్టోబరు 3వ తేదీ నుంచి ఘనంగా నిర్వహిస్తున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. ఇందుకు సంబంధించిన పో స్టర్‌ను ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తన నివాసంలో ఆదివారం ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15వ తేదీ వరకు జరిగే ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి కుంకుమ పూజలతో పాటు సాంస్కృతిక కార్యక్రమా లు నిర్వహించనున్నట్టు చెప్పారు. ఆఖరి రోజు తీర్థం జరుగుతుందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. అలాగే దివాన్‌చెరువులోని ఆగమాశ్రమంలో వేంకటేశ్వ రస్వామి ఆలయం వద్ద శ్రీరాజ్యలక్ష్మిదేవి సన్నిధిలోను, స్థానిక రాంబాబు డాక్ట రు గృహావరణలోని శ్రీవిశ్వేశ్వరమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వ చ్చే నెల 3వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని ఆలయార్చకుడు పవనాచా ర్యులు, డాక్టర్ కేవీఆర్ సుబ్రహ్మణ్యం దంపతులు తెలిపారు. ఈ ఉత్సవాలు 12వ తేదీ వరకూ జరుగుతాయని, అమ్మవారు రోజుకొక అలంకారంలో దర్శన మిస్తారని చెప్పారు. 9న సరస్వతీదేవికి పూజలు జరుగుతాయని చెప్పారు.

రాజరాజేశ్వరి దేవీ నవరాత్రుల పోస్టర్ ఆవిష్కరణ

కోరుకొండ, సెప్టెంబరు 29: కోరుకొండలోని కాపవరం సెంటర్లో శ్రీ రాజరాజే శ్వరి అమ్మవారి 34వ వార్షిక దేవీ నవరాత్రుల పోస్టర్‌ను ఆదివారం కోరుకొం డలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆవిష్కరించారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ వచ్చే నెల 3 నుంచి ప్రారంభమయ్యే ఈ ఉత్సవాలు 10రోజుల పాటు జరుగుతాయని చెప్పారు. 9న 108 మంది దంపతులతో సామూహిక సహస్ర కుంకుమార్చన, 13న అమ్మవారి గ్రామోత్సవం, 17న అన్నసమారాధన ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త నీరుకొండ బాబ్జి, కట్ట సత్తిబాబు, మల్లేసు, జనసేన నాయకుడు బదిరెడ్డి దొర, ఎస్ఎంసీ ఛైర్మన్ తెలగంశెట్టి శివ పాఆల్గొన్నారు.



దేవీ నవరాత్రుల పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బత్తుల

గుండె కోసం పరుగు



రాజమహేంద్రవరం తిలక్ రోడ్డులో 3కే వాక్ నిర్వహిస్తున్న దృశ్యం

రాజమహేంద్రవరం అర్బన్, సెప్టెంబరు 29: శరీరంలో ప్రధాన అవయవ మైన గుండెపై ప్రతిఒక్కరూ సమగ్ర అవగాహన కల్గి ఉండాలని పల్స్ హాస్పి టల్స్ యాజమాన్యం వైద్య నిపుణులు డాక్టర్ లక్ష్మణ్ కొల్లూరి, డాక్టర్ వంశీకృ ష్ణంరాజు అన్నారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ఆదివారం రాజమహేంద్రవ రం తిలక్ రోడ్డులోని పల్స్ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిలో ఉచిత మెగా కార్డి యాక్ మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ముందుగా తిలక్‌రోడ్డు నుంచి ఐఎంఏ హాలు వరకూ 3కే వాక్ నిర్వహించారు. విజయభారతి చెస్ట్ ఇనిస్టి ట్యూట్ అధినేత డాక్టర్ గూడూరి శ్రీనివాస్, రాధిక దంపతులు ఈ వాక్‌ను ప్రారంభించారు. మెడికల్ క్యాంపులో 2డీ ఎకో, ఈసీజీ, ఆర్‌బీఎస్, బీపీ తదిత ర వైద్య పరీక్షలు చేశారు. సామాన్యుడికి కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి తీసుకురావాలనేదే తమ లక్ష్యమని ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మణ్ అన్నారు.

అలరించిన సంగీత కచేరి

రాజమహేంద్రవరం కల్చరల్, సెప్టెంబరు 29: స్థానిక దానవాయిపేట శ్రీ పాండురంగస్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం సాయంత్రం సంగీత లహరి కళావేదికపై కర్ణాటక సంగీత గాత్ర కచేరీ శ్రోతలను అలరించింది. ఆ ర్.సీత, ఆర్.శంకర్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వంగల నరసింహాచార్యులు(మృదంగం), మల్లాది నరసింహారావు(గాత్ర), పురాణం గణపతి(వయోలిన్) పాల్గొన్నారు. శ్రోతలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

రూ.3 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు



బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ

కోరుకొండ, సెప్టెం బరు 29: ప్రాణాంతక మైన బోన్ క్యాన్సర్‌తో బాధపడుతున్న మహి ళకు వైద్యం నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి రూ.3లక్షలు మంజూరయ్యింది. కాన వరం గ్రామానికి చెందిన మాదారపు శివ నాగదుర్గ కొంతకాలంగా బోన్ క్యాన్సర్‌తో బాధప డుతోంది. కుటుంబీ కులు ఇప్పటికే సుమారు రూ.3.50 లక్షలు ఖర్చు చేసి ఆర్థికంగా చితికిపో యారు. దీంతో వారు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణను కలవగా ఆయన డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ద్వారా సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దాంతో సీఎం సహాయ నిధి నుంచి రూ.3 లక్షలు మంజూరయింది. మంజూరు పత్రాలను ఎమ్మెల్యే బత్తుల.. నాగదుర్గ భర్తకు అందజేశారు

రూ.1.80 కోట్లతో రోడ్లకు మరమ్మతులు

ఆర్అండ్‌బీ ఏఈ కిరణ్

రాజానగరం, సెప్టెంబరు 29: రాజానగరం నియోజకవర్గం పరిధిలో రూ.1.80 కోట్లతో ఆర్అండ్‌బీ రహదారులకు అత్యవసర మరమ్మతు పనులు చేపట్టనున్నట్టు ఏఈ కిరణ్ ఆదివారం తెలిపారు. రాజానగరం-భూపాలపట్నం(వయా) నరేం ద్రపురం, త్రిమూర్తులుస్వామి గుడి రోడ్డు నుంచి కొత్త వెలుగుబంద, ఎన్‌హెచ్-5, చక్రద్వారబంధం, శ్రీకృష్ణపట్నం, పాతతుంగపాడు అండ్ బ్రాంచ్ రోడ్డు నెం.1 నుంచి పాతవెలుగుబంద టు ఎన్‌హెచ్5 అండ్ బ్రాంచ్ రోడ్డు నెం.2 వరకు రూ.40 లక్షలతో 23.400 కిలోమీటర్ల మేర ఆర్అండ్‌బీ రహదారు లకు అత్యవసర మరమ్మతు పనులు చేయనున్నట్టు చెప్పారు. అలాగే గండేప ల్లి-నందరాడ రోడ్డు (వయా)సీతారాంపురం, గాదరాడ బ్రాంచ్ రోడ్డు నెం.1, సీతారాంపురం-మురారి బ్రాంచ్ రోడ్డు నెం.2, సీతారాంపురం-కనుపూరు అండ్ బ్రాంచ్ రోడ్డు నెం.3లో కలవచర్ల గ్రామ పరిధి వరకు రూ.30 లక్షలతో అత్య వసర మరమ్మతులు చేపడతామన్నారు. అలాగే ఆర్‌కే రోడ్డు శాటిలైట్‌సిటీ-కొ త్తతుంగపాడు (వయా)సంపత్‌నగరం, జి.యర్రంపాలెం వరకు రూ.40 లక్షల తోనూ, బలభద్రపురం-ద్వారపూడి(వయా)కాపవరం, ముక్కినాడ, మల్లంపూడి, కొత్తతుంగపాడు, వేములపల్లి బ్రాంచ్ రోడ్డు నెం.1 అన్నంవేములపల్లి-నామ వరం(వయా)జి.యర్రంపాలెం, బ్రాంచ్ రోడ్డు నెం.2 మల్లంపూడి-వీరంపాలెం రోడ్డు రూ.40 లక్షలతో మరమ్మతు పనులు చేపట్టనున్నట్టు చెప్పారు. అలాగే రాజమహేంద్రవరం-కేశవరం రోడ్డు(వయా)పుణ్యక్షేత్రం రోడ్డు రూ.10 లక్షలు, రాజానగరం-పెడపర్తివేరు రోడ్డు రూ.15 లక్షలతో మరమతు పనులు చేపడతా మన్నారు. విజయవాడ-విశాఖపట్నం రోడ్డు(ఓల్డ్ ఎన్‌హెచ్-5)రాజానగరం వరకు రూ.5 లక్షతో ఇన్‌టెన్సివ్ ప్యాచ్ వర్కు పనులకు సంబంధించి టెండర్లు పిలిచామని, ఈ ప్రక్రియ పూర్తైన వెంటనే మరమ్మతు పనులు ప్రారంభిమ స్తామని ఆర్అండ్‌బీ ఏఈ కిరణ్ తెలిపారు.

జగన్ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

కొవ్వూరు, సెప్టెంబరు 29: ఇదేం భారతదేశం, ఇదేం హిందుత్వం అన్న జగన్మోహనరెడ్డి తన మాటలను ఉపసంహరించుకోవాలని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు సోము వీర్రాజు అన్నారు. బీజేపీ కిసాన్ మోర్చ రాష్ట్ర క మిటీ పిలుపుమేరకు ఆదివారం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిక్కి నాగేంద్ర ఆధ్వ ర్యంలో గోష్పాదక్షేత్రంలోని సుందర గోవిందుడి ఆలయంలో స్వామిని దర్శించుకుని, గోపూజలు చేశారు. వీర్రాజు మాట్లాడుతూ రూ.320కు ఆవు నెయ్యి వస్తుందా? నెయ్యి కల్తీ జరగలేదని జగన్ ఎలా చెప్తారన్నారు. రూ.6 వేల కోట్ల బడ్జెట్‌లో నెయ్యికి రూ.600 కోట్లు ఖర్చు చేయడానికి జగన్ ఎం దుకు ఆలోచించారని ప్రశ్నించారు. హిందుత్వాన్ని కించపరిచే విధంగా వ్యా ఖ్యలు చేయడం బాధాకరమన్నారు. తిరుమలలో సంప్రదాయం ప్రకారం డిక్లరేషన్‌లో సంతకం చేసి వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడానికి జగన్ ఎందుకు ఇబ్బంది పడుతున్నారని ప్రశ్నించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పిల్లలమర్రి మురళీకృష్ణ, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు సత్యకుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొమ్ముల దత్తు, టి.విజయవాణి పాల్గొన్నారు.

కోట సత్తెమ్మకు విశేష పూజలు

నిడదవోలు, సెప్టెంబరు 29: నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం లోని కోటసత్తెమ్మ దేవస్థానంలో ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుప్రభాత సేవ ధూపహారతి, నిత్యార్చనా, లలితా పారా యణం, సహస్రనామ కుంకుమ పూజలు, క్షీర, మహానివేదన జరిపారు. అనంతరం ప్రత్యేక పూల అలంకరణలో ఉన్న అమ్మవారిని భక్తులు దర్శిం చుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆదివారం అమ్మవారికి ఇష్టమైన రోజు కావడంతో పలు జిల్లాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయం కళకళలా డింది. అమ్మవారికి ప్రత్యేక దర్శనం, అన్నదాన విరాళాలు, ప్రసాద విక్ర యాలు, పూజా టికెట్ల ద్వారా రూ.1,08,800 ఆదాయం లభించినట్టు ఆలయ సహాయ కమిషనర్ వి.హరి సూర్యప్రకాష్, ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ అండ్ ఛైర్మన్ దేవులపల్లి రవిశంకర్ తెలిపారు.

బీఎంపీ అసోసియేషన్ ఆవిర్భావ వేడుకలు



సత్యనారాయణను సత్కరిస్తున్న అసోసియేషన్ సభ్యులు

రాజమహేంద్రవరం కల్చరల్, సెప్టెంబర్ 29: ది ఏపీ స్టేట్ బేసిక్ మెడి కల్ ప్రాక్టీషనర్స్(బీఎంపీ) అసోసియేషన్ రాజమండ్రి రూరల్ మండల శాఖ సర్వ సభ్య సమావేశం స్థానిక దానవాయిపేట గంగా ఎమర్జెన్సీ హాస్పిటల్‌లో ఆదివారం జరిగింది. అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సభ్యు లు జెండా ఎగురవేశారు. గంగా హాస్పిటల్ డాక్టర్లు పిల్లాడి పరమహంస, పి.చైతన్య, బీస్పందన, కోళ్ల వెంకటేష్ పాల్గొని బీఎంపీలకు రోగులకు వైద్యం చేయడంలో తీసుకోవలసిన జాగ్రత్తలు మెలకువలను వివరించారు. కార్యక్ర మంలో అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు లంక సత్యనారాయణ, కన్నా బత్తుల శ్రీనివాస్, ఆకాశం గౌరీష్‌బాబు, పక్కుర్తి సత్యనారాయణ, ఎంవీవీ సత్యనారాయణ, ఎస్‌కే సిద్దు, పి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

శ్రీరంగపట్నంలో వినాయక రథోత్సవం

కోరుకొండ, సెప్టెంబరు 29: శ్రీరంగపట్నంలోని గౌరీసెంటర్‌లో వినా యకుడి నూతన రథోత్సవ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, ఆయన సతీమణి వెంకటలక్ష్మి ఆదివారం ప్రారంభించారు. అంతకుముందు వారు వినాయకుడికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం గ్రామస్థులు తయారు చేయించిన నూతన రథానికి పూజలు చేశారు. ఆపై ఎమ్మెల్యే రథాన్ని లాగి ఉత్సవాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కంటే నాగ కేశవరావు, తనకాల నాగేశ్వరరావు, బదిరెడ్డి స త్యనారాయణ మూర్తి, బుద్దా బాపుజీ, అడపా వీరబాబు, బీవీవీ సత్యనారా యణ, కటకం చలం, ఏడీప మల్లికార్జునరావు పాల్గొన్నారు.

వరద బాధితులకు 'ప్రశాంతి' ఆర్థిక సాయం



ఎమ్మెల్యే నల్లమిల్లికి చెక్కును అందజేస్తున్న ప్రశాంతి స్కూల్ యాజమాన్యం

అనపర్తి సెప్టెంబరు 29: విజయవాడ వరద బాధితుల సహాయార్థం సీఎం సహాయ నిధికి కుతుకులూరుకు చెందిన ప్రశాంతి విద్యానికేతన్ విద్యా ర్థులు ఆర్థిక సాయం అందించారు. వరద బాధితుల కోసం పాఠశాల విద్యా ర్థులంతా రూ.50 వేలు సేకరించారు. ఆ మొత్తాన్ని డీడీ రూపంలో ఆదివారం రామవరంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి అందజేశారు. ఈ సంద ర్భంగా విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ నల్లమిల్లి తాతారెడ్డి, ప్రిన్సిపాల్ సాయి భరద్వాజ్, కరస్పాండెంట్ డి.సత్తిబాబు, ఎండీ వెంకన్నబాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ముళ్లపూడి కుటుంబానికి పరామర్శ

నల్లజర్ల, సెప్టెంబరు 29: పశ్చిమగోదావరి జిల్లా జడ్పీ మాజీ ఛైర్మన్ ముళ్ల పూడి బాపిరాజు తండ్రి వెంకటరత్నం ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని ఎమ్మెల్యే నల్లిమిల్లి రామకృష్ణారెడ్డి, వైజాగ్ ఎమ్మెల్సీ దువ్వాడ రామారావు ఆదివారం పరామర్శించారు. వెంకటరత్నం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు తాతిన సత్యనారాయణ, చీపురుగూడెం ఎంపీటీసీ రావూరి వెంకటరమణ, గొంటుముక్కల వేణు, ఆలపాటి రామకృష్ణ పాల్గొన్నారు.

నేడు నారా భువనేశ్వరి రాక

ఎన్‌టీఆర్ సంజీవని ఉచిత ఆరోగ్య రథం ప్రారంభం



రాజమహేంద్రవరం రూరల్, సెప్టెంబరు 29 :సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి సోమవారం రాజమహేంద్రవరంలో పర్యటించనున్నారు. హైదరాబాద్ నుంచి విమానంలో బయలుదేరి రాజమహేంద్రవరం ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు.గోరంట్ల శాంతారావు ఫౌండేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేయనున్న ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్ అండ్ మొబైల్ క్లినిక్‌ను భువనేశ్వరి ప్రారంభిస్తారు. ఉదయం 10.30 గంటలకు రాజమహేంద్రవరం ప్రకాష్‌నగర్‌కు చేరుకుని బ్లడ్‌బ్యాంక్‌ను ప్రారంభిస్తారు. అనంతరం డాక్టర్లతో ముఖాముఖి నిర్వహిస్తారు.అనంతరం 11.30 గంటలకు కొంతమూరు పంచాయతీ ఆఫీసులో ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్య రథం (మొబైల్) క్లినిక్ ప్రారంభిస్తారు.మధ్యాహ్నం 1.45 గంటలకు కొంతమూరు నుంచి బయలుదేరి మధురపూడి విమానాశ్రయానికి చేరుకుని హైదరాబాద్‌కు తిరిగి వెళతారు. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నారు.



రాజమహేంద్రి!

పేరు రాజమహేంద్రి.. పేరుకు తగినట్టే నగరంలో రాజసం ఉట్టిపడుతూనే ఉంటుంది.. నగరానికి తగ్గట్లు రైల్వే స్టేషన్..మరో పక్క బస్టాండ్.. ఇంకో పక్క విమానాశ్రయం.. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లాలన్నా రాజమార్గమే.. ప్రస్తుతం ఆ మార్గాలనే మరింత ఆధునీకరించనున్నారు. దీనిలో భాగంగా రైల్వే స్టేషన్‌ను మరింత రాజసం ఉట్టిపడలా తీర్చిదిద్దేందుకు ఏకంగా రూ.285 కోట్ల నిధులు మంజూరు చేశారు.. డిసెంబరు తర్వాత పనులకు శ్రీకారం చుట్టేందుకు సన్నద్ధమవుతున్నారు. మరో పక్క విమానయానంది ఇదే పరిస్థితి. ఏకంగా రూ.350 కోట్లు మంజూరు చేశారు. బస్టాండ్‌ను అభివృద్ధి చేస్తున్నారు. వచ్చే పుష్కరాల నాటికి నగర రూపురేఖలు మారిపోయేలా ప్రతిపాదనల దశలో పనులు ఉన్నాయి.

పట్టాలపై దూసుకుపోదాం.. గాలిలో ఎగిరిపోదాం

- ప్రజా రవాణాలో పరుగులు
- కూటమి ప్రభుత్వం దూకుడు
- ఎయిర్‌పోర్ట్‌కు రూ.350 కోట్లు
- రైల్వే స్టేషన్‌కు రూ.285 కోట్లు
- ఆధునీకరణ దిశగా అడుగులు
- డిసెంబర్ తర్వాత నుంచి పనులు?
- 2027 పుష్కరాలకు పూర్తి
- ఆర్టీసీకి కొత్త ఈ-బస్‌లు

(రాజమహేంద్రవరం - ఆంధ్రజ్యోతి)

గోదారోళ్లకు గేట్‌వే వంటి రాజమహేంద్రవరం ప్రజా రవాణాలో పరుగులు పెట్టనుంది.సదుపాయాలతో మెరుగులు దిద్దుకోనుంది.ఇప్పటికే ఇక్కడి నుంచి పౌర విమానయానం, రైలు ప్రయాణం, రోడ్డు రవాణా ద్వారా రోజూ వేలల్లో ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వంలో తూర్పున చతికిలపడిన ప్రజారవాణా వ్యవస్థను కూటమి ప్రభుత్వం కేంద్ర సహకారంతో రయ్.. రయ్ అంటూ టాప్‌గేర్‌లో పరుగులు పెట్టించ నుంది. విమానాశ్రయానికి కొత్తరెక్కలు, రైల్వేస్టేషన్‌కి అంతర్జాతీయ హంగులు,ఆర్టీసీకి కొత్త బస్సులు..ఇలా ప్రజా రవాణాలో తూర్పునకు మహ ర్దశపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం.

అంతర్జాతీయ స్థాయిలో రైల్వే స్టేషన్

ఓరెండేళ్లలో..అంటే పుష్కరాల నాటికి రాజమండ్రి రైల్వే స్టేషన్ రూపురేఖలు సమూలంగా మారిపోనున్నా యి. రానున్న 50 ఏళ్లకు సరిపడా అంతర్జాతీయ స్థాయిలో హంగులు,సదుపాయాలు రానున్నాయి. ఎయిర్‌పోర్టు మాదిరిగా సౌకర్యాలు కల్పించనున్నారు. పనులను పట్టాలెక్కించడానికి ఎంపీ పురందేశ్వరి పరుగులు పెడుతున్నారు.ఈ మేరకు ఇప్పటికే రూ.285 కోట్లు మంజూరయ్యాయి. స్థానికంగా ఉన్న ప్రాధాన్యాలపై ఎంపీ పురందేశ్వరి కొన్ని సూచనలు చేశారు.రైల్వే స్టేషన్‌కు తూర్పు వైపున వేగంగా అభివృద్ధి చెందుతుండ డం, రాకపోకలకు ఈ దారి దగ్గరగా ఉండడం, హైవేకు సులభంగా వెళ్లే అవకాశం ఉండడం, భవిష్యత్ అవసరాలు వంటి కారణాలతో తూర్పు వైపున తగు దృష్టి సారించాలని రైల్వే అధికారు లకు పురందేశ్వరి విన్నవించారు. ఆమె చొరవతో పనులకు సంబంధించిన అంచనాలు ఢిల్లీ స్థాయిలో తుది రూపుదిద్దుకుంటున్నాయి.టెండర్లు, సాంకేతిక అను మతులు తదితర ప్రక్రియ పూర్తయి ఈ డిసెంబరులో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టే అవకాశం ఉంది.రాజమండ్రి రైల్వే స్టేషన్ గుండా రోజుకు సుమారు 120 రైళ్ల ద్వారా సరాసరిన 30,336 మంది రాకపోకలు సాగిస్తున్నారు. ఏడాదికి రూ.140 కోట్ల ఆదాయం సమకూరుతోంది.గతేడాది జూలైలో ఎన్ఎస్‌జీ-2 హోదా జాబితాలోకి స్టేషను చేరింది.

విమానయానానికి కొత్త రెక్కలు

పౌర విమానయానానికి తూర్పు గోదావరి, కాకి నాడ, కోనసీమ జిల్లాలు,ఉమ్మడి తూర్పులోని మన్యం ప్రాంతాల వారికి రాజమండ్రి ఎయిర్‌పోర్ట్ (మధురపూడి) గేట్‌వే వంటిది. గత టీడీపీ ప్రభు త్వంలో దీనిని విస్తరించారు. నైట్ ల్యాండింగ్ సదుపాయం తీసుకొచ్చారు. ఆపరేటర్లు ఒకరి కంటే ఎక్కువగా ఉండేవాళ్లు. ఏడాదికి ప్రయాణించే వారి సంఖ్య 4 లక్షల వరకూ పెరిగింది. ప్రస్తుత సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు స్వయానా బావ మరిది అయిన కింజరాపు రామ్మోహన్ నాయుడు కేంద్ర పౌర విమానయాన శాఖ చూస్తున్నారు. దీంతో తూర్పు ప్రజల విమానాశ్రయానికి కలిసొచ్చే రోజులు వచ్చాయి. ఆయన చొరవతో రూ.350 కోట్ల నిధులు మంజూరు కావడమే కాకుండా అభివృద్ధి పనులను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.దీంతో వచ్చే ఏడాది చివరి నాటికి విమానాశ్రయం రూపురేఖలు మారిపోనున్నాయి.ప్రస్తుతం 225 మంది ప్రయాణికుల సామర్థ్యం ఉండగా అది ఏకంగా 2 వేలకు పెరగనుంది. ప్రస్తుతం 4 పెద్ద, 2 చిన్న, 8 హెలికాప్టర్లు నిలిపే వీలున్న ఏప్రాన్‌ల సంఖ్యను నాలుగుకు పెంచుతారు.దీంతో మరో రెండు మూడు విమానాలు నిలిపే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ఏటీఆర్ రకం విమాన సర్వీసులను ఒక ఆపరేటర్ మాత్ర మే నడుపుతున్నారు. వీటిలో గరిష్ఠంగా 72 మంది మాత్రమే ప్రయాణించే వీలుంది. టెర్మినల్ విస్తరణలో భాగంగా 1750 చదరపు మీటర్లు ఉన్న రన్‌వేను 3,165 మీటర్లకు పెంచుతారు. దీంతో బోయింగ్, ఎయిర్ బస్ వంటి భారీ విమానాలు రాకపోకలు సాగించడానికి వీలుంటుంది. ఈ విమానాల్లో 180-220 మంది ప్రయాణించవచ్చు. మొత్తం కొత్త టెర్మి నల్ భవనం 22 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉం టుంది.నాలుగు ఎస్కలేటర్లు, ఐదు ఎలివేటర్లు ఉం టా యి.ఇప్పటి వరకూ ప్రయాణికులు టెర్మినల్ నుంచి విమా నం ఆగిన ప్రదేశానికి బస్సుల్లో వెళ్లి ఎక్కుతున్నారు.ఇకపై ఎయిరో బ్రిడ్జిల ద్వారా టెర్మినల్ నుంచి నేరుగా విమా నంలోకి ప్రవేశించవచ్చు.700 కార్లు నిలిపే విధంగా పార్కి ంగ్ ఏరియాను విస్తరిస్తారు. కార్గోని మెరుగు పర చనున్నారు.దీంతో కోనసీమ, ఏలూరు జిల్లాల్లోని కొబ్బరి, మత్స్య ఉత్పత్తుల ఎగుమతి సులభతరం అవుతుంది. ప్ర స్తుతం హైదరాబాద్, చెన్నై,బెంగళూరుకు 20 సర్వీసులు నడుస్తున్నాయి.భవిష్యత్తులో షిరిడీ, అయోధ్య, వారాణసీ, ముంబై, తిరుపతికి నడిపే ప్రతిపాదనలు ఉన్నాయి.కొత్త టెర్మినల్ భవనం పూర్తయి విమానాల సంఖ్య పెరిగి ధర లు కాస్త సహేతుకంగా ఉంటే ఏడాదికి 4 నుంచి ఆరేడు లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించే అవకాశం ఉంది.

ప్రగతి రథ చక్రాలు పరుగు

గత ప్రభుత్వంలో తుక్కయిన రోడ్లపై డొక్కు బస్సుల్లో ప్రయాణం గుర్తుందా?.ఇంటికి వెళ్లాక ఒళ్లునొప్పుల మాత్ర తప్పకుండా వేసుకోవాల్సిందే. బస్సు శబ్దాలకు చిర్రెత్తుకొచ్చేది. ప్రగతి రథచక్రాలు ఊగుతూ నడిచేవి. ఇప్పుడు ఆ పరిస్థితిని మంచి ప్రభుత్వం క్రమంగా మారుస్తోంది. ఇప్పటికే రోడ్లు వేస్తున్నారు. ప్రజారవాణాలో అతి ముఖ్యమైన ప్రగతి రథ చక్రాలకు ఊతం ఇచ్చే దిశగా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు.దీనిలో భాగంగా తూర్పువాసులకు ప్రధానమైన రాజమ హేంద్రవరం ఆర్టీసీ డిపోలో డొక్కు బస్సులుపోయి కొత్త బస్సులు రానున్నాయి. ఇప్పటికే 87 ఆర్టీసీ, 57 అద్దె బస్సులు నడుస్తున్నాయి. వీటిలో నవంబరుకు 3 బస్సులకు 15 ఏళ్లు నిండుతుంది. వీటిని ఆపేయాల్సి ఉంటుంది. డొక్కు బస్సుల సంఖ్యా తక్కువేమీ లేదు.గత ఐదేళ్లలో బస్సుల మరమ్మతులు, స్పేర్ పార్టులకు వైసీపీ ప్రభుత్వం డబ్బులు ఇవ్వకపోవడంతో ఉన్నవాటినే ఏదోలా తిప్పుతూ వచ్చారు. ఇప్పుడు ఆ తిప్పలు తప్పనున్నాయి.కూటమి ప్రభుత్వం వచ్చాక ఇప్పటికే ఆర్టీసీకి సూపర్‌లగ్జరీ,అల్ట్రా డీలక్స్ ఆరు, అద్దె ప్రాతిపదికన ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగులు 7 కలిపి 13 కొత్త బస్సులు వచ్చాయి.50 ఎలక్ట్రికల్ బస్సులు త్వరలో రానున్నాయి. ఇప్పటికే రోజుకు 35 వేల మంది ప్రయాణిస్తుండగా రోజుకు సరాసరి రూ.20 లక్షలు, పండుగల వంటి ప్రత్యేక దినాల్లో రూ.24 లక్షల వరకూ ఆదాయం సమకూరుతోం ది. బస్సులు,సదుపాయాలు సమకూరితే ప్రయాణికుల సంఖ్యఆదాయం పెరిగే అవకాశం ఉంది.గత ఐదేళ్లలో కండక్టర్లు,డ్రైవర్లు నియామకాలు పట్టించుకోలేదు.ఉన్నవాళ్లనే డబుల్, ట్రిబుల్ డ్యూటీలతో రుద్దేశారు. ప్రస్తుతం 170 మంది కండక్టర్లు ఉండగా 15 మంది కొరత ఉంది.182 మంది డ్రైవర్లు ఉండగా 20 మంది అవసరత ఉంది.

రూపురేఖలు మారేదిలా..

రైల్వే స్టేషను అభివృద్ధి పనులు గతి శక్తి (రైల్వే బోర్డు) ఆధ్వర్యంలో జరగనున్నాయి. ఇప్పటికే ఇంజనీర్లు ఎలివేషన్‌కి సంబంధించి మూడు రకాల ప్రతిపాదనలు సిద్ధం చేశారు.వాటిలో ఒకటి అనుమతి పొందనుంది.ఇప్పటి రైల్వే స్టేషను రూపు రేఖలు పూర్తిగా మారిపోనున్నాయి. రైల్వే స్టేషను లోపల అంతా ఏసీ సదు పాయం, వెడల్పు ఫుట్ ఓవర్ బ్రిడ్జిలపై స్టాల్స్, ఎస్కలేటర్లు, లిఫ్టులు ఇలా చాలా సౌకర్యాలు రానున్నాయి. ఇటు గూడ్సు షెడ్ నుంచి అటు ఏడీ ఆర్ఎం కార్యాలయం వరకూ ఉన్న భవనాలను తొలగించి నాలుగు అంతస్తులతో అధునాత భవనం నిర్మిస్తారు. పోలీస్‌స్టేషన్ దగ్గర నుంచీ అన్ని కార్యా లయాలు అదే భవనంలో ఉంటాయి. మెయిన్ స్టేషన్ బిల్డింగ్ ఏకంగా 1473 స్క్వేర్ మీటర్లలో ఉంటుంది. పోర్టి కో ప్రస్తుతం 68 చ.మీ ఉండగా 338 చదరపు మీటర్లు వస్తుంది.బుకింగ్ కౌంటర్లు సమూలంగా మారిపోతాయి. ఇప్పుడు 21 చ.మీల్లో ఉండగా 250 చ.మీకు పెంచుతారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో సాధారణ, స్లీపర్, ఏసీ క్లాస్, మహిళల వెయిటింగ్ హాల్స్, వాష్‌రూమ్స్, బుకింగ్ కౌంటర్లు, ఫ్రూట్ స్టాల్.. మొదటి ఫ్లోర్‌లో ఏసీ డీలక్స్ 3 రూ మ్స్, నాన్ ఏసీ రూమ్ ఒకటి, నాన్ ఏసీ డార్మిటరీ క్యాబిన్స్ 9, ఏసీ డార్మిటరీ క్యాబిన్స్ 5,ఆస్పత్రి తదితర సదుపాయాలు వస్తాయి. ప్రయాణికులు, సిబ్బంది వాహనాలను దృష్టిలో పెట్టుకొని పార్కింగ్ ప్రదేశాలు ప్రతిపాదించారు. కార్లు 191, ఆటోలు 381, ద్విచక్ర వాహనాలు 814 పట్టే విధంగా పార్కింగ్ ప్లాన్ చేశారు.203 సైకిళ్లను నిలుపుకునే విధం గా ప్లాన్‌లో ప్రతి పాదించడం విశేషం. మొత్తం 14,600 చదరపు మీటర్ల పార్కింగ్ ఏరియా ఉంటుంది.లిఫ్టులతో మల్టీలెవెల్ ఆటోమేటెడ్ ర్యాంపుల సిస్టం నిర్మిస్తారు. అయి తే గోదావరి రైల్వే స్టేషను అభివృద్ధిపై కూడా దృష్టి సారించాలని ప్రయాణికులు కోరుతున్నారు. సిటీలోని ప్రధాన ప్రాంతాలకు ఈ స్టేషను బాగా దగ్గరగా ఉండడంతో కొన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపాలనే డిమాండ్ ఉంది.



ప్రమాదానికి గురైన యువతికి ధైర్యం చెబుతున్న మంత్రి దుర్గేష్

మంత్రి దుర్గేష్ పెద్ద మనసు

రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైన యువతికి సపర్యలు

కడియం, సెప్టెంబరు 29 : మంత్రి కందుల దుర్గేష్ రోడ్డు ప్రమాదానికి గురైన యువతికి చికిత్స చేయించి పెద్దమనసు చాటుకున్నారు.. వేమగిరి-కడియపులంక మధ్యలో జాతీయ రహదారిపై సోమవారం మధ్యాహ్నం రెండు మోటారు సైకిళ్లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో ఒక మోటారు సైకిల్‌పై ఉన్న యువతి కిందపడి గాయాలపాలైంది.అటుగా వెళుతున్న రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ గమనించి వెంటనే కాన్వాయ్ ఆపారు. కారు దిగి రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైన యువతికి కంగారుపడకమ్మా..ఏం పరవాలేదంటూ ధైర్యం చెప్పారు. తన సిబ్బందితో ప్రాథమిక చికిత్స చేయించి ఆసుపత్రికి తరలించారు.



యూటీఎఫ్ జిల్లా స్థాయి క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ ఐవీ

టీచర్లూ.. ఆడేశారు..

యూటీఎఫ్ జిల్లా స్థాయి క్రీడాపోటీలు ఆరంభం

రాజమహేంద్రవరం అర్బన్, సెప్టెంబరు 29 : క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఐ. వెంకటేశ్వరరావు అన్నారు. రాజమహేంద్రరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల క్రీడా మైదానంలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీలను ఎమ్మెల్సీ ఐవీ, డీఈవో వాసుదేవరావు ప్రారంభించారు. క్రీడలు మనిషిలో చైతన్యం నింపుతాయన్నారు. ఖాళీ సమయాల్లో ప్రతి ఒక్కరూ ఆటలు ఆడాలన్నారు.డీఈవో వాసుదేవరావు మాట్లాడుతూ నిత్యం పని ఒత్తిడితో సతమతమయ్యే ఉద్యోగులు అప్పుడప్పుడైనా క్రీడల్లో పాల్గొనాలన్నారు.యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అరుణకుమారి మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి యూటీఎఫ్ రాజీలేని కృషి చేస్తున్నదన్నారు. స్లో రన్నింగ్, రన్నింగ్, షాట్‌పుట్, వాలీబాల్, చెస్, క్రికెట్, బ్యాడ్మింటన్ తదితర పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జయకర్,షరీఫ్, పీఈటీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విజేతలుగా నిలిచిన న్యాయవాదులతో జిల్లా జడ్జి గంధం సునీత

పోటీతత్వం ఉండాలి

న్యాయవాదుల క్రీడాపోటీల్లో జిల్లా జడ్జి సునీత

రాజమహేంద్రవరం సిటీ, సెప్టెంబరు 29: ప్రతి ఒక్కరూ పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత సూచించారు. రాజమహేంద్రవరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాస్మోపాలిటన్ క్లబ్,బార్ అసోసియేషన్ హాలులో జరుగుతున్న రాష్ట్రస్థాయి న్యాయవాదుల షటిల్, బ్యాడ్మింటన్, కేరమ్స్, చెస్ పోటీలు ఆదివారంతో ముగిశాయి.ఈ మేరకు ఆయా పోటీల్లో విజేతలకు బహుమతులు అందించి మాట్లాడారు. క్రీడలతో మనసు దృఢంగా ఉంటుందన్నారు. మానసిక ఒత్తిడిని జయించవచ్చన్నారు. క్రీడాపోటీల నిర్వహణ అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు తవ్వల వీరేంద్రనాథ్,ఏపీ బార్ కౌన్సిల్ సభ్యుడు ముప్పాళ్ళ సుబ్బారావు, జనరల్ సెక్రటరీ పెళ్కూరు రమేష్ , కాశి శ్రీనివాసరావు, కర్ర హనుమంతరావు, ధర్నాల కోట వెంకటేశ్వరరావు, బీరా అరుణ్‌కుమార్, కాస్మోపాలిటన్ క్లబ్ అధ్యక్షుడు డీవీవి త్రినాద్, సీనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

రావులపాలెంలో చిరుత కలకలం

గౌతమి గోదావరి లంకల్లో కనిపించిందంటూ హల్‌చల్



రావులపాలెం, సెప్టెంబరు 29: రావులపాలెం గౌతమి వంతెన సమీపంలోని లంకల్లో చిరుత కనిపించిందంటూ ఆదివారం సోషల్ మీడియాలో ప్రచారం హల్‌చల్ చేసింది. ఈ ప్రచారాన్ని అధికారులు కొట్టిపారేశారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో గత 25 రోజులుగా చిరుత పులి సంచారంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్న సంగతి తెలిసిందే. ఆదివారం తెల్లవారుజామున చేపలవేటకు వెళ్లిన మత్స్యకారులు గంగరాజు, వెంకటేశ్వరరావు గౌతమి వం తెన సమీపంలోని లంకల్లో చిరుత పులి కనిపించిందని చెప్పినట్టు సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. దీంతో అప్రమత్తమైన అధికారులు ఆ ప్రాంతంలో పరిశీలించారు. దీనిపై స్పందించిన డీఎఫ్‌వో ప్రసాద్ అవన్నీ వదంతులనీ.. చిరుతపులి కనిపించిందని ప్రచారం జరుగుతున్న ప్రాంతంలో పరిశీలించగా ఎటువంటి ఆధారాలు లభ్యం కాలేదన్నారు.సోమవారం ఉదయం పూర్తిస్థాయిలో మరోసారి పరిశీలిస్తామని తెలిపారు.



పందలపర్రు ర్యాంపు వద్ద గుమిగూడిన లారీల యజమానులు

అక్రమంగా తరలిపోతున్న ఇసుక

- బిల్లులు లేకుండా రెండు లారీలతో ఇసుక
- పందలపర్రులో అడ్డుకున్న లారీల యజమానులు
- అక్రమ తరలింపుపై ఆగ్రహం.. ఆందోళన
- పోలీసులు చేరుకుని సముదాయింపు
- ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్

నిడదవోలు, సెప్టెంబరు 29 : ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగిపోతూనే ఉంది. ఒక పక్క చాలా మంది ఇసుక దొరక్క కష్టాలు పడుతుంటే మరో పక్క అక్రమార్కులు మాత్రం ఇసుకను దోచేస్తున్నారు. ఈ సంఘటనే అందుకు ఉదాహరణ. నిడదవోలు మండలం పందలపర్రు ర్యాంపు నుంచి ఇసుక సరఫరా జరుగుతోంది. జిల్లాలో ఆ ర్యాంపు నుంచి మాత్రమే ఇసుక సరఫరా అవుతుండడంతో డిమాండ్ నెలకొంది. దీంతో ప్రతి రోజూ వందలాది లారీలు క్యూకడుతున్నాయి. ఆదివారం చాలా మంది లారీ డ్రైవర్లు ఇసుక కోసం క్యూలో ఉన్నారు. వాళ్ల కళ్లెదుటే లోపలకు వెళ్లిన రెండు లారీలు ఇసుకను లోడ్ చేసుకుని మళ్లీ అంతే స్పీడ్‌గా బయటకు వచ్చాయి. ఇది గమనించిన లారీ డ్రైవర్లు రెండు లారీలను అడ్డగించారు.బిల్లులు లేకుండా ఇసుక తరలిస్తున్నట్టు గుర్తించి ఆందోళనకు దిగారు. ఇసుక మాఫియాకు చెందిన ఒక వ్యక్తి ఇసుక దందాకు పాల్పడుతూ ఇసుక లోడింగ్ చేయించుకుని బిల్లులు లేకుండా వెళ్లిపోతున్నట్టు చెబుతున్నారు.దీంతో ర్యాంపు వద్ద ఉన్న అధికారులు లారీ యజమానులను సముదాయించడానికి ప్రయత్నించినా ఆగలేదు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తికి అధికారులు సైతం కొమ్ముకాస్తున్నారంటూ లారీ యజమానులు మండిపడ్డారు. విషయం బయటకు పొక్కడంతో హడావిడిగా ఒక వ్యక్తి బిల్లులు కొట్టించుకున్నాడు. ఈ రెండు లారీలు సీజ్ చేస్తే తప్ప లోడింగ్ జరగనివ్వమంటూ లారీ యజమానులు భీష్మించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని లారీ డ్రైవర్లను శాంతింపజేశారు. విచారణ చేసి కేసు నమోదు చేస్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

రాజమహేంద్రవరం రూరల్, సెప్టెంబరు 29: ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం సోమవారం యథావిధిగా జరుగుతుందని కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు.ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు మునిసిపల్,సబ్‌కలెక్టర్,మండల కార్యాలయాల్లో జరుగుతుందని చెప్పారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



ఎక్కడి వారు అక్కడే.. గప్‌చుప్!

రాజమహేంద్రవరంలో వింత బదిలీలు

బదిలీ అంటే బాధెందుకు.. భయమెందుకు.. మారిన పరిణామాల నేపథ్యంలో ప్రస్తుతం అధికారుల తీరిది.. ఎందుకంటే కాస్త లౌక్యం.. చేతిలో సొమ్ములు ఉంటే చాలు సీటు మారాల్సిన పనిలేదు.. ఎక్కడికో వెళ్లా ల్సిన అవసరమూ లేదు.. ఎక్కడ ఉన్నారో అక్కడే బదిలీ చేయించుకోవచ్చు. రాజమహేంద్రవరంలో వివిధ ప్రభుత్వ శాఖల బదిలీల్లో వింత పోకడలే అందుకు ఉదాహరణ.

- సీటు మారినా.. మారని ప్లేస్
- కార్పొరేషన్ టు రుడాకు బదిలీ
- మరొకరు రుడా టు కార్పొరేషన్‌కు..
- ఇంకొకరు నగరంలో మరో శాఖకు..
- ఎక్కడికక్కడే సర్దుబాట్లు
- ఇక్కడే పాతుకుపోయిన ఎంహెచ్‌వో
- దిగువ స్థాయి సిబ్బంది విస్మయం
- బదిలీలపై రకరకాల వాదనలు

రాజమహేంద్రవరం సిటీ,సెప్టెంబరు 29: బదిలీలు ప్రభుత్వాలు మారినప్పుడు, సర్వీసు 2 నుంచి ఐదేళ్ళు ఒకే చోట పూర్తి చేసుకున్నప్పుడు మాత్రమే జరుగుతుంటాయి. రాజమహేంద్రవరంలో కూడా ఇదే తరహా బదిలీలు సాగుతున్నాయి కాకపోతే కొంత డిఫరెంట్. రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీతో పాటు పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్, శాఖల బదిలీలు చాలా విడ్డూరంగా ఉన్నాయి. ఎంత విడ్డూరం అంటే ఎక్కడికక్కడే సీట్లను సర్దేసుకున్నా రు. గత ప్రభుత్వంలో ప్రజా ప్రతినిదులతో అంటకాగిన అధికారులను ఖచ్చితంగా బదిలీ చేస్తారు. కొత్త వారిని నియమిస్తారని కొన్ని శాఖల్లో సిబ్బంది భావిస్తుండగా ఆయా అధికారులను చాలా విచిత్రంగా కాంపౌండ్ దాటకుండా బదిలీ చేసి సర్దుబాటు చేయడం విమర్శలకు తావిస్తోంది.

రుడా టూ కార్పొరేషన్ టూ రుడా

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగంలో బదిలీలు చిత్రవిత్రంగా జరిగా యి. వైసీపీ ప్రభుత్వంలో అనుకూలంగా పనిచేసిన ముఖ్యఅధికారులు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ సీటుకే అతుక్కుపోవడం గమనార్హం. నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం వచ్చేసరికి సిటీప్లానర్ గత ప్రభుత్వ హయాంలో పనిచేశారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఆయన నెల్లూరుకు బదిలీ అయ్యినట్టు వెంటనే దానిని రద్దు చేయించుకున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఇంతలో అనుహ్యంగా ఆయన్ను రుడా చీఫ్ ప్లానింగ్ అధికారిగా బదిలీ చేశారు. రుడాలో ఇప్పటివరకు ప్లానింగ్ అధికారిగా పనిచేసిన కోటయ్యను రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ సిటీ ప్లానర్‌గా బదిలీ చేశారు. అసిస్టెంట్ సిటీప్లానర్ అనితను కార్పొరేషన్ టూ రుడాకు, బాలాజీ, కృష్ణను ఇతర జిల్లాకు బదిలీలు చేశారు.

ఇంజనీరింగ్ విభాగంలో

రాజమహేంద్రవరంనగరపాలక సంస్థ ఎస్ఈగా గత ప్రభుత్వంలో పనిచేసిన పాండురంగారావును ఇక్కడ నుంచి రాజమహేంద్రవరం లోనే ఉన్న పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగానికి బదిలీ చేశా రు. అయన వచ్చి రెండేళ్లు పూర్తయింది. సాధా రణ బదిలీల్లో భాగంగా ఎక్కడో చోటకు బదిలీ అవుతా రని అంతా అనుకున్నారు.. పదవీ విరమణకు దగ్గరపడి న నేపథ్యంలో ఎస్ఈని రాజమహేంద్రవరం ఎంజీ కాంప్లెక్స్ సమీపంలోని పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగానికి బదిలీ చేశారు. ఇంజనీరింగ్ విభాగంలో ఈఈ శేషగిరిరావును ఏలూరు టిడ్కోకు బదిలీ చేశారు. మరికొంత మందిని విజయవాడ, విశాఖపట్నానికి బదిలీ చేశారు. క్షేత్రస్థాయిలో కొంత మందిని తటస్థంగా ఉంచేశారు. ఏళ్ల తరపడి పనిచేస్తున్నావారిని అంతర్గతంగా సీట్లు మార్చారు. వీరికి ప్రత్యేక మైన జీవోను తీసుకువచ్చి మార్చాల్సి ఉంది. ఈ జీవో రాక గత 30 ఏళ్ళుగా నగరపాలక సంస్థలో కేవలం సీట్లు మారుతున్న ఉద్యోగులు ఎంతో మంది ఉన్నారు. ఇక్కడే ఉద్యోగంలో చేరి ఇక్కడే పదవీ విరమణ పొందిన వారు ఉన్నారు.



పబ్లిక్ హెల్త్ విభాగం..

రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ పబ్లిక్ హెల్త్ విభాగంలో బదిలీలేకుండా పోయాయి. ఎంహెచ్‌వో డాక్టర్ వినూత్న వచ్చి మూడేళ్లు దాటినా ఆమెను కొనసాగిస్తున్నారు. శానిటరీ సూపర్‌వైజర్లు కూడా ఎప్పటి నుంచో ఇక్కడే పనిచేస్తున్నారు. వాస్తవానికి సీనియార్టీని బట్టి పదోన్నతిపై బదిలీ చేయాల్సి ఉండగా అదిలేదు. ఈ విభాగంలో కూడా బదిలీలు లేవు ఎక్కడివారు అక్కడే పనిచేస్తున్నారు.

గత పాలకులతో చెట్టాపట్టాల్..?

రాజమహేంద్రవరంలో అనేక అక్రమ కట్టడాలు, అనధికార పనులకు ఆజ్యం పోసిన కొంత మంది అధికారులు ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో కూడా అక్కడిక్కడ సీట్లు మార్చుకుని ఉండిపోవడం విస్మయానికి గురిచేస్తోంది. ఇంజనీరింగ్ విభాగంలో పనిచేసిన వారు ఉన్నారు. వీరిలో కొంత మందిని మాత్రమే బదిలీలు చేశారు. క్షేత్రస్థాయిలో బదిలీలు లేవు.రాజమహేంద్రవరానికి కొత్త అధికారులు వస్తే గత ప్రభుత్వ, ప్రజాప్రతినిధుల అక్రమాలు బయటకు తీస్తారని కూటమి నాయకులు ఎదురుచూస్తున్న క్రమంలో బదిలీలు నిరాశ మిగిల్చాయి. పాతఅధికారులే సీట్లు మారి పనిచేస్తే ఎవరిలో పాలు వారు దాచుకుంటారనే విమర్శలు ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి www.andhrajyothy.com

తూర్పుగోదావరి

• రాజమహేంద్రవరం సిటీ/ రూరల్ • రాజానగరం • అనపర్తి • కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

భారీ వర్షంతో పొగాకు రైతుల ఆందోళన

గోపాలపురం, సెప్టెంబరు 29: ఒకవైపు ఉక్కపోత...మరోవైపు అడపాదడపా కురుస్తున్న వర్షాలకు పొగాకు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆదివారం మధ్యాహ్నం గోపాలపురంలో కుండపోత వర్షం కురిసింది. సుమారు రెండు గంటలపాటు ఎడతెరిపిలేని వర్షం కురవడంతో ప్రజలు ఇబ్బందులుపడ్డారు. మండలంలో ప్రతిరోజు ఏదో ఒకచోట వర్షం పడుతోంది.



బైక్ ర్యాలీలో పాల్గొన్న సమితి సభ్యులు

ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

తాళ్లపూడి, సెప్టెంబరు 29: తిరుమల లడ్డూ కల్తీకి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ తాళ్లపూడిలో ధర్మ జాగరణ సమితి, ఆర్ఎస్ఎస్ శాఖల ఆధ్వర్యంలో ఆదివారం తాళ్లపూడి బస్టాండు సెంటరు నుంచి బైక్‌ర్యాలీ చేపట్టారు. తాళ్లపూడి, ప్రక్కిలంక, వేగేశ్వరపురం గ్రామాల మీదుగా ఈ ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో అడ్డా శ్రీరామమోహన్, బొర్రా శ్రీరామమూర్తి, కలిశెట్టి సన్యాసినాయుడు, ఇందుగుల రామకృష్ణ, సొలస సుధీర్, సొలస కాశీవిశ్వనాధం తదితర సమితి సభ్యులు పాల్గొన్నారు.



సుందర గోవిందుని ఆలయంలో గోపూజ చేస్తున్న బీజేపీ నాయకులు

హిందుత్వంపై జగన్ వ్యాఖ్యలు హేయం

కొవ్వూరు, సెప్టెంబర్ 29: ఇదేం భారతదేశం, ఇదేం హిందూత్వం అన్న మాజీ సీఎం జగన్ తన మాటలను ఉపసంహరించుకోవాలని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు సోము వీర్రాజు అన్నారు. ఆదివారం కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిక్కి నాగేంద్ర ఆధ్వర్యంలో గోష్పాద క్షేత్రంలోని సుందర గోవిందుని ఆలయంలో వెంకటేశ్వరస్వామిని దర్శించుకుని, గోపూజలు చేశారు. ఈ సందర్భంగా సోము వీర్రాజు మాట్లాడుతూ హిందువుల మనోభావాలను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. తిరుమల సంప్రదాయం ప్రకారం డిక్లరేషన్‌లో జగన్ సంతకం చేసేందుకు ఎందుకు ఇబ్బందులు పడుతున్నారని ప్రశ్నించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, కౌన్సిలర్ పిల్లలమర్రి మురళీకృష్ణ, కిసాన్‌మోర్చ జిల్లా అధ్యక్షుడు సత్యకుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షులు బొమ్ముల దత్తు, తాడిమళ్ళ విజయవాణి, గంధ్రోతు పవన్, బి.మణికంట తదితరులు పాల్గొన్నారు.



గోష్పాద క్షేత్రంలో సుందరేశ్వరస్వామికి పంచామృతాభిషేకాలు నిర్వహిస్తున్న పండితులు

సుందరేశ్వరస్వామికి లక్ష బిళ్వార్చన

కొవ్వూరు, సెప్టెంబర్ 29: గోష్పాదక్షేత్రంలోనున్న బాలాత్రిపుర సుందరేశ్వర స్వామికి ఆదివారం లక్ష బిళ్వార్చన నిర్వహించారు. కొవ్వూరు గోష్పాదక్షేత్ర లక్ష పత్రి పూజా కమిటీ అధ్యక్షుడు అనుపిండి చక్రధరరావు పర్యవేక్షణలో ఆదివారం పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మేడూరి సుబ్బన్న కుమారులు పూజలు చేపట్టారు. ఉదయం నుంచి గణపతిపూజ, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, బాలాత్రిపుర సుందరి అమ్మవారికి శ్రీసూక్త విధానంలో కుంకుమ పూజలు, సుందరేశ్వరస్వామికి బిళ్వార్చన చేశారు. అనంతరం దేవతామూర్తులను అలంకరించి నీరాజనమంత్ర పుష్పాలు సమర్పించారు. ఆలయ అర్చకులు కౌతవరపు బాను, దేవరకొండ సాయిప్రసాద్, ఉమామహేశ్వర శర్మలు పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మానేపల్లి శ్రీనివాసశాస్త్రి, సుందర గణేష్, పమ్మి రవిబాబు, తెన్నేటి సూర్యనారాయణ, కలిగొట్ల కృష్ణారావు, ఎ.చల్లారావు, కందుకూరి లక్ష్మీనరసింహశాస్త్రి, పుల్లే సత్యనారాయణమూర్తి, బల్లమూడి సత్యనారాయణమూర్తి, లంక రాధాకృష్ణ, పలువురు భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

కోట సత్తెమ్మకు విశేష పూజలు



నిడదవోలు, సెప్టెంబరు 29: నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలోనున్న కోటసత్తెమ్మ దేవస్థానంలో ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమై ధూపహారతి, నిత్యార్చన, లలితా పారాయణం, సహస్రనామ కుంకుమ పూజలు జరిపారు. అనంతరం అమ్మవారికి మహానివేదన చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆదివారం అమ్మవారికి ఇష్టమైన రోజు కావడంతో పలు జిల్లాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది. భక్తులకు అసౌకర్యం కలగ కుండా అన్ని చర్యలు తీసుకున్నారు. అమ్మవారికి రూ.1,08,800 ఆదాయం లభించినట్లు ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి వి.హరి సూర్యప్రకాష్, ఫౌండర్ ఫ్యామిలి మెంబర్ అండ్ చైర్మన్ దేవులపల్లి రవి శంకర్ తెలిపారు.

ఆర్యాపురం కోఆపరేటివ్ బ్యాంక్..పేదల బ్యాంక్

105వ మహాజన సభలో మంత్రి దుర్గేష్

రాజమహేంద్రవరం సిటీ, సెప్టెంబరు 29: రాజమహేంద్రవరం కేంద్రంగా నిర్వహిస్తున్న ది ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ పేదల బ్యాంక్ అని రాష్ట్ర పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. స్థానిక వీటీ డిగ్రీ కళాశాలలో ఆదివారం జరిగిన బ్యాంక్ 105వ మహాజన సభకు ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరితో కలిసి ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగంలో ఎంతో అనుభవం ఉన్న చల్లా శంకర్రావు నేతృత్వంలో ఇతర డైరెక్టర్ల సారథ్యంలో బ్యాంక్ ప్రగతి పథంలో నడుస్తుందని, అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఒకానొక దశలో ఆర్యాపురం బ్యాంక్ ప్రగతి కుంటిపడిపోతుందన్న భయం అందరిలో నున్న సమయంలో రాజకీయాల్లో పెనుమార్పులు రావడం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో బ్యాంక్ పాలకులు అభివృద్ధి సాధించేలా పట్టాలెక్కించారన్నారు. ప్రభుత్వపరంగా బ్యాంక్‌కు అవసరమైన సహకారం అందిస్తామన్నారు. అనంతరం గోరంట్ల మాట్లాడుతూ బ్యాంక్‌ను పాలక మండలి అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. కార్యక్రమంలో ఏపీ టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు, ఆర్యాపురం బ్యాంక్ చైర్మన్ చల్లాశంకర్రావు, వైస్ చైర్మన్ పోలాకి పరమేష్, డైరెక్టర్లు యెనుముల రంగబాబు, పడాల శ్రీనివాస్, బుడ్డిగ రవికొండలరావు, పిల్లి శ్యామ్ పాల్గొన్నారు.



మహాజన సభలో పాల్గొన్న మంత్రి దుర్గేష్, ఎమ్మెల్యే గోరంట్ల

గోతులతో వాహనదారుల ఇక్కట్లు

దేవరపల్లి, సెప్టెంబరు 29: దేవరపల్లి మండలం పల్లంట్ల, దేవరపల్లి పోలవరం కాల్వ సమీపంలో చిన్నపాటి వర్షానికే గోతుల్లో నీరుచేరి చెరువులను తలపిస్తున్నాయి. ప్రతిరోజూ దేవరపల్లి నుంచి పల్లంట్ల, కురుకూరు మీదుగా నిడదవోలుకు ప్రతిరోజూ ద్విచక్ర వాహనాలు, కార్లు, బస్సులు రాకపోకలు సాగిస్తుంటాయి. ఇటీవలి వర్షాలకు చాలా చోట్ల గోతులుపడటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతిరోజూ ఆటోలు, స్కూల్ బస్సులు ఈ మార్గం గుండా రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ ఆటోల్లో పల్లంట్ల, కురుకూరు, చిక్కాల, నిడదవోలు తదితర ప్రాంత ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. ముందు ఈ గోతుల్లోపడి ఎవరూ ప్రమాదాలబారిన పడక ముందే ఇక్కడున్న గోతులను వెంటనే పూడ్చాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.



గుంతల్లో నీరు చేరిన దేవరపల్లి, పల్లంట్ల రోడ్లు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

కష్టపడిన వారికి గుర్తింపు తథ్యం

ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

కొవ్వూరు, సెప్టెంబర్ 29: పార్టీలో కష్టపడిన వారందరికి గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కొవ్వూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం పార్టీ సభ్యత్వ నమోదుపై నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేశారన్నారు. ఎవరికి కష్టమొచ్చినా అందుబాటులో ఉంటానన్నారు. పార్టీ సభ్యత్వ నమోదును త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో మద్దిపట్ల శివరామకృష్ణ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వరద బాధితులకు బ్యాడ్మింటన్ అసోసియేషన్ విరాళం

కొవ్వూరు, సెప్టెంబర్ 29: గత ప్రభుత్వం లక్షల కోట్లు అప్పుచేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టేసిందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం అల్లూరి వెంకటేశ్వరరావు మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో కొవ్వూరు బాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు వరద బాధితుల సహాయార్థం ఎమ్మెల్యేకు రూ.లక్ష చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గంలో దాతృత్వం చాటుకున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, కంటమణి రామకృష్ణారావు, అసోసియేషన్ కార్యదర్శి పొట్రు మురళి, సూరపనేని చిన్న, మామిడిశెట్టి దుర్గాప్రసాద్, చంద్రశేఖర్, సర్పంచ్ పాలడుగుల లక్ష్మణరావు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు దాయన రామకృష్ణ, కంటమణి కిషోర్, రామారావు తదితరులు పాల్గొన్నారు.



దేవీ నవరాత్రుల పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బత్తుల

అక్టోబరు 3 నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు

రాజానగరం/దివాన్‌చెరువు, అక్టోబరు 29: మండలంలోని చక్రద్వారబంధంలో దేవి నవరాత్రులను అక్టోబరు 3వ తేదీ నుంచి నిర్వహిస్తున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తన నివాసంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15వ తేదీ వరకు జరిగే ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి కుంకుమ పూజలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు చెప్పారు. దివాన్‌చెరువులోని ఆగమాశ్రమంలో వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద శ్రీరాజ్యలక్ష్మీదేవి సన్నిధిలోను, స్థానిక రాంబాబు డాక్టరు గృహావరణలోని శ్రీవిశ్వేశ్వరమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వచ్చేనెల 3వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని ఆలయార్చకుడు పవనాచార్యులు, డాక్టర్ కేవీఆర్ సుబ్రహ్మణ్యం దంపతులు తెలిపారు. ఈ ఉత్సవాలు 12వ తేదీ వరకూ జరుగుతాయని, అమ్మవారు రోజుకొక అలంకారంలో దర్శనమిస్తారని చెప్పారు. 9న సరస్వతీదేవికి పూజలు జరుగుతాయని చెప్పారు.



సత్యనారాయణను సత్కరిస్తున్న అసోసియేషన్ సభ్యులు

బీఎంపీ అసోసియేషన్ ఆవిర్భావ వేడుకలు

రాజమహేంద్రవరం కల్చరల్, సెప్టెంబర్ 29: ది ఏపీ స్టేట్ బేసిక్ మెడికల్ ప్రాక్టీషనర్స్(బీఎంపీ) అసోసియేషన్ రాజమండ్రి రూరల్ మండల శాఖ సర్వ సభ్య సమావేశం స్థానిక దానవాయిపేట గంగా ఎమర్జెన్సీ హాస్పిటల్‌లో ఆదివారం జరిగింది. అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సభ్యులు జెండా ఎగురవేశారు. గంగా హాస్పిటల్ డాక్టర్లు పిల్లాడి పరమహంస, పి.చైతన్య, బి.స్పందన, కోళ్ల వెంకటేష్ పాల్గొని బీఎంపీలకు రోగులకు వైద్యం చేయడంలో తీసుకోవలసిన జాగ్రత్తలు మెలకువలను వివరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు లంక సత్యనారాయణ, కన్నాబత్తుల శ్రీనివాస్, ఆకాశం గౌరీష్‌బాబు, పక్కుర్తి సత్యనారాయణ, ఎంవీవీ సత్యనారాయణ, ఎస్‌కే సిద్దు, పి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అంబేడ్కర్ మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ అధ్యక్షుడిగా వెంకట్రావు



బయ్యే వెంకట్రావు

నిడదవోలు, సెప్టెంబరు 29: పట్టణంలోని అంబేడ్కర్ మల్టీపర్పస్ కమ్యూనిటీ హాలులో ఆదివారం జరిగిన సర్వ సభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకు న్నారు. గౌరవాధ్యక్షులుగా గుమ్మడి జయరాజు, అధ్యక్షులుగా బయ్యే వెంకట్రావు,ఉపాధ్యక్షులుగా నూతలపాటి వెంకటేశ్వర రావు, కార్యదర్శిగా బయ్యే లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శిగా నక్కా వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బైపే రాజేశ్వర రావు, కోశాధికారిగా ఎలిపిన సత్య నారాయణలను ఎన్నుకున్నారు.

అలరించిన సంగీత కచేరి

రాజమహేంద్రవరం కల్చరల్, సెప్టెంబరు 29: స్థానిక దానవాయిపేట శ్రీ పాండురంగస్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం సాయంత్రం సంగీత లహరి కళావేదికపై కర్ణాటక సంగీత గాత్ర కచేరీ శ్రోతలను విశేషంగా అలరించింది. ఆర్.సీత, ఆర్.శంకర్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వంగల నరసింహాచార్యులు(మృదంగం), మల్లాది నరసింహారావు(గాత్ర), పురాణం గణపతి(వయోలిన్) పాల్గొన్నారు. అధిక సంఖ్యలో శ్రోతలు హాజరయ్యారు.



వెంకటరత్నం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి

వెంకటరత్నం చిత్రపటానికి అనపర్తి ఎమ్మెల్యే పరామర్శ

నల్లజర్ల, సెప్టెంబరు 29: జడ్పీ మాజీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు తండ్రి వెంకటరత్నం ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని అనపర్తి ఎమ్మెల్యే నల్లిమిల్లి రామకృష్ణారెడ్డి, వైజాగ్ ఎమ్మెల్సీ దువ్వాడ రామారావు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాపిరాజు తండ్రి ముళ్ళపూడి వెంకటరత్నం చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉండి మాజీ ఎమ్మెల్యే కలవపూడి శివ, టీడీపీ మండలాధ్యక్షుడు తాతిన సత్యనారాయణ, చీపురుగూడెం ఎంపీటీసీ రావూరి వెంకట రమణ, గొంటుముక్కల వేణు, ఆలపాటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



చాగల్లు సెంటర్‌లోని తాగునీటి ట్యాంకు. మరమ్మతులు పరిశీలిస్తున్న అధికారులు, నాయకులు

తాగునీటి ట్యాంకుకు మరమ్మతులు

చాగల్లు, సెప్టెంబరు 29: సెంటర్‌లో తాగునీటి ట్యాంకు నిర్మాణం జరిగి అర్థ శతాబ్దం పైగా అవుతుంది. చాగల్లు గ్రామంలోని సగానికి పైగా కుటుంబాలకు తాగునీరు సరఫరా జరుగుతోంది. ఎంతో ఉపయోగకరంగా ఉండే ఈ ట్యాంకు పెచ్చులూడి, అధ్వానంగా మారడంతో మరమ్మతులు చేయవలసిన అవసరం ఏర్పడింది. ప్రజల నుంచి ఎన్ని వినతులు వచ్చినప్పటికిని గత ప్రభుత్వంలో పట్టించుకున్న వారు లేరు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం రావడంతో మరమ్మతులు చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో రూ.15 లక్షలతో అంచనాలు తయారుచేసి అధికారుల ఆమోదం లభించడంతో పనులు కూడా ప్రారంభించారు. పంచాయతి కార్యదర్శి ఎల్.రవికుమార్ మాట్లాడుతూ ట్యాంకు మరమ్మతుల కారణంగా పైపులైన్ల ద్వారా నీటి సరఫరా చేస్తారని ప్రజలు సహకరించాలని కోరారు. ట్యాంకు మరమ్మతులు చేపట్టినందుకు గ్రామస్తులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ముమ్మరంగా వరి కోతలు



తీపర్రు వద్ద కోసిన ధాన్యాన్ని బస్తాలకు ఎత్తుతున్న కూలీలు

పెరవలి, సెప్టెంబరు 29: కానూరు, ఉసులుమర్రు, తీపర్రు, కానూరు అగ్రహారం గ్రామాల పరిధిలో వరి కోతలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ గ్రామాల పరిధిలో బోరునీటి ఆధారంగా వరినాట్లు త్వరగా వేయడం వల్ల ముందుగానే కోతకు వచ్చాయి. ఇటీవల అడపాదడపా వర్షాలు కురుస్తున్నప్పటికి ఎండ కాస్తున్న సమయంలో వరి కోతలు నిర్వహిస్తున్నారు. ఎకరానికి 40 బస్తాల వరకు దిగుబడి వస్తుందని రైతులంటున్నారు. ఇటీవల అడపాదడపా పడుతున్న వర్షాల వల్ల గింజలు ఆరబెట్టే అవకాశం లేకపోవడంతో అలానే విక్రయిస్తున్నట్లు రైతులు చెబుతున్నారు.



రాజమహేంద్రవరం తిలక్ రోడ్డులో 3కే వాక్

గుండె కోసం పరుగు

రాజమహేంద్రవరం అర్బన్, సెప్టెంబరు 29: శరీరంలో ప్రధాన అవయవమైన గుండెపై ప్రతిఒక్కరూ సమగ్ర అవగాహన కల్గి ఉండాలని పల్స్ హాస్పిటల్స్ యాజమాన్యం వైద్య నిపుణులు డాక్టర్ లక్ష్మణ్ కొల్లూరి, డాక్టర్ వంశీకృష్ణంరాజు అన్నారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ఆదివారం రాజమహేంద్రవరం తిలక్ రోడ్డులోని పల్స్ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిలో ఉచిత మెగా కార్డియాక్ మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ముందుగా తిలక్‌రోడ్డు నుంచి ఐఎంఏ హాలు వరకూ 3కే వాక్ నిర్వహించారు. విజయభారతి చెస్ట్ ఇనిస్టిట్యూట్ అధినేత డాక్టర్ గూడూరి శ్రీనివాస్, రాధిక దంపతులు ఈ వాక్‌ను ప్రారంభించారు. మెడికల్ క్యాంపులో 2డీ ఎకో, ఈసీజీ, ఆర్‌బీఎస్, బీపీ తదితర వైద్య పరీక్షలు చేశారు. సామాన్యుడికి కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి తీసుకురావాలనేదే తమ లక్ష్యమని ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మణ్ అన్నారు.

కార్నియాల సేకరణ

తాళ్లపూడి, సెప్టెంబరు 29: తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామానికి చెందిన చెరుకూరి రాజ్యలక్ష్మి ఆదివారం మృతి చెందారు. దీంతో ఆమె కుటుంబ సభ్యులు లైన్స్‌క్లబ్ మండల ప్రతినిధులకు తెలుపగా నిడదవోలు రాజేశ్వరి రామకృష్ణ మిషన్ కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది ద్వారా రాజ్యలక్ష్మి కార్నియాలను సేకరించి హైదరాబాదులోని ఎల్‌వీ ప్రసాదు కంటి ఆసుపత్రికి తరలించినట్లు మండల లైన్స్‌క్లబ్ చార్టర్ అధ్యక్షుడు మార్ని రామ్మూర్తి తెలిపారు.

యోగా గురువు నరేష్‌కు డాక్టరేట్



నరేష్

నిడదవోలు, సెప్టెంబరు 29: పట్టణానికి చెందిన యోగా గురువు పొడుగు నరేష్‌కు ఆదివారం తమిళనాడులోని కోసూరు పట్టణంలో జరిగిన కార్యక్రమంలో ఆమెరికన్ విస్‌డమ్ పీస్ యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. సమాజంలో సోషల్ సర్వీస్‌తో పాటు యోగాలో సేవలందిస్తున్న ఈయన డాక్టరేట్ అందుకోవడంపై పలువురు మిత్రులు, పట్టణ ప్రముఖులు అభినందించారు.

ఆర్థికసాయం

దేవర పల్లి, సెప్టెంబరు 29: ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు జనసేన ముందుంటుందని ఆ పార్టీ నాయకులు కాళ్ళ వెంకటరత్నం, దాసరి శేషు, పార్టీ గ్రామ అధ్యక్షుడు దావాల శ్రీను అన్నారు. దేవరపల్లి మండలం త్యాజంపూడి గ్రామానికి చెందిన ఈగల రవికుమార్ లక్ష్మి దంపతులకు రోడ్డు ప్రమాదంలో గాయపడిన సంగతి తెలిసిందే. దీంతో వీరి వైద్య పరీక్షల నిమిత్తం త్యాజంపూడి గ్రామం తరపున రూ.42 వేలు, జనసేన పార్టీ తరపున రూ.41,500, దేవరపల్లి జనసేన పార్టీ తరపున రూ.17,600 అందజేసినట్టు జనసేన నాయకులు తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు టపా కోటసత్యనారాయణ, వాసంశెట్టి శ్రీను, కుర్రం సతీష్, కొమ్మిరెడ్డి సతీష్, ఏ.కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు వెంటనే చెల్లించాలి



మాట్లాడుతున్న బండి సూర్యప్రకాశ్

దేవరపల్లి, సెప్టెంబరు 29: విశ్రాంతి ఉద్యోగుల 11వ పీఆర్‌సీ పీఆర్‌వో బకాయిలను వెంటనే చెల్లించాలని విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యదర్శి బండి సూర్యప్రకాశ్‌రావు కోరారు. దేవరపల్లిలో విశ్రాంత ఉద్యోగుల భవనం వద్ద జిల్లా కోర్ కమిటీ సమావేశం పల్లా సత్యనారాయణమూర్తి అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా బండి సూర్యప్రకాశ్‌రావు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు పెండింగు బకాయిలను ఒకేసారి చెల్లించాలన్నారు. 12వ పీఆర్‌సీ నియమించాలని 30 శాతం ఐఆర్‌ను ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. కమ్యూనికేషన్ పించన్‌ను సీపీపీ 11 సంవత్సరాలకు పరిమితం చేయాలన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు దాసరి సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు అభినందనీయం

చాగల్లు, సెప్టెంబరు 29: సకాలంలో వైద్యసేవలు అందక ఇబ్బందిపడుతున్న వారికి సహాయం చేసేందుకు అంబులెన్సు కల్పించడం అభినందనీయమని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం నెలటూరులో జరిగిన కార్యక్రమంలో స్రవంతి హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు కొరారు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబులెన్సును ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన మానవత సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆళ్ళ హరిబాబు, నాదెళ్ళ శ్రీరామ్, కరుటూరి సతీష్, కేతా సాహెబ్, బొడ్డు రాజు, యడ్లపల్లి రకారావు, ఎంపీపీ కాకర్ల నారాయుడు, లయన్స్ అధ్యక్షుడు ఆళ్ళ వీరవెంకట సత్యనారాయణ, మానవత సభ్యులు తన్నీడి బోసు, ద్వారపూడి సూర్యచంద్రరావు, ఉనమట్ల విజయలక్ష్మీ, ఎన్‌డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరంగపట్నంలో వినాయక రథోత్సవం

కోరుకొండ, సెప్టెంబరు 29: శ్రీరంగపట్నంలోని గౌరీ సెంటర్‌లో వినాయకుడి నూతన రథోత్సవ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, ఆయన సతీమణి వెంకటలక్ష్మి ఆదివారం ప్రారంభించారు. అంతకుముందు వారు వినాయకుడికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం గ్రామస్థులు తయారు చేయించిన నూతన రథానికి పూజలు చేశారు. అపై ఎమ్మెల్యే రథాన్ని లాగి ఉత్సవాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కంటే నాగ కేశవరావు, తనకాల నాగేశ్వరరావు, బదిరెడ్డి సత్యనారాయణమూర్తి, బుద్దా బాపుజీ, అడపా వీరబాబు, బీవీవీ సత్యనారాయణ, కటకం చలం, ఏడీఏ మల్లికార్జునరావు పాల్గొన్నారు.

కవులూరులో జోరుగా అక్రమ కట్టడాలు

• చోద్యం చూస్తున్న ఆర్అండ్‌బీ అధికారులు • రోడ్డుకు ఆనుకుని నిర్మాణాలు • ముక్కున వేలేసుకుంటున్న స్థానికులు

నల్లజర్ల సెప్టెంబరు 29: ఆర్అండ్‌బీ స్థలంలో అక్రమ కట్టడం కొనసాగుతున్నా సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారన్న ఆరోపణలున్నాయి. దీనికితోడు ఇటీవల ఆర్అండ్‌బీ రోడ్డుపై వాటర్ ట్యాంకర్ ఉంచి పనులు నిర్వహించడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వివరాల్లోకి వెళితే...నల్లజర్ల మండలం కవులూరు ప్రధాన సెంటర్‌లో రోడ్డుకు దగ్గరగా అక్రమ కట్టడం కడుతున్నట్టు తెలిసింది. ఆ గ్రామంలో ఇరువైపులా పోటీపడి రోడ్డు స్థలాన్ని ఆక్రమించుకుని అక్రమ కట్టడాలు కడుతున్నారన్న ఆరోపణలున్నాయి. దీంతో రోడ్డు ఇరుకుగా మారి వాహనాలు ఎదురైనప్పుడు తప్పించుకోవడం కష్టంగా మారుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ఆర్అండ్‌బీ అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప పట్టించుకోవడం లేదని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు.

సర్వే చేసి అక్రమ కట్టడాలు తొలగిస్తాం

వెంకటరమణ, ఆర్అండ్‌బీ డీఈ

నల్లజర్ల మండలం కవులూరు నిర్మించిన అక్రమ కట్టడం తమ దృష్టి రాలేదు.శుక్రవారం ఏఈని పంపించి సర్వే చేసి అక్రమంగా కట్టడాలు ఉంటే వెంటనే తొలగిస్తాం



కవులూరులో ఆర్అండ్‌బీ స్థలాన్ని ఆక్రమించి కడుతున్న దృశ్యం

సినిమా గైడ్

కొవ్వూరు

యువరాజ్‌మాల్ స్క్రీన్ 1	సరిపోదా శనివారం
వై.స్క్రీన్2	డిమోంటి
దేవిశ్రీ(గాయత్రి	డబుల్ ఇస్మార్ట్
అనన్య	అయ్

నిడదవోలు

వీ మ్యాక్స్	దేవర
రాధాకృష్ణ	దేవర
శ్రీగణపతి	అయ్, కమిటీ కుర్రోళ్లు

దేవరపల్లి

శ్రీరామ్‌నాథ్ సినీ మ్యాక్స్	దేవర
త్రినాథ్ సినీ మ్యాక్స్	దేవర